జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో

పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500

కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600

Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 71 విశాఖపట్నం | గురువారం 02 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# వైఎస్సార్ హయాంలో విశేష అభివృద్ధి..

## వేడుకగా 'వైఎస్సార్' అవార్డుల ప్రదానోత్సవం..



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది 'వైఎస్సార్' అవార్డులను అందజేసింది. నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరై.. పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 27 మంది వ్యక్తులు, సంస్థలకు ఈ పురస్కారాలను అందజేశారు. గవర్నర్, సీఎం జగన్ చేతుల మీదుగా వివిధ రంగాలకు 27 మంది అవార్డులను స్వీకరించారు. వీటిలో 23 వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు, 4 వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులు ఉన్నాయి. ఈ సందర్భంగా సీఎం జగన్.. మాట్లాడుతూ మూడేళ్లుగా వైఎస్సార్ అవార్డులు అందించే సాంప్రదాయం కొనసాగు తోందని.. ఇకముందు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఈ ఏడాది 27 మందికి వైఎస్సార్ అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ముందుగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్.. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం, విద్యా, వైద్య రంగాల్లో విశేష అభివృద్ధి జరిగిందని తెలిపారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. దేశంలోనే మొదటిసారిగా రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు అభినందనీయమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సాయం అందుతోందని.. అయిదు డిప్యూటీ సీఎం పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చి.. అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఏపీ 7వ స్థానంలో నిలిచిందన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

# ప్రతి రాష్ట్రంలో ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేపడతాం: కేజ్రీవాల్



న్యూఢిల్లీ: తమ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలో తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధం చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ప్రకటించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న 5,000 మంది పారిశుధ్య కార్మికులను క్రమబద్ధం చేయాలన్న ప్రతిపాదనకు మున్సిపల్ కౌన్సిల్ మంగళవారం ఆమోదం తెలిపింది. అదే విధంగా 3,100 మంది కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలన్న ప్రతిపదానను కూడా కౌన్సిల్ ఆమోదించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బుధవారం వర్చువల్‌గా జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ను బిజెపి పాలించిన కాలంలో పారిశుధ్య కార్మికులను శ్రమదోపిడీకి గురిచేసిందని ఆయన ఆరోపించారు. పంజాబ్‌లో కూడా తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను చేపట్టామని, పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఇప్పటికే 30,000 మంది తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధం చేసిందని ఆయన తెలిపారు.

# గీత కార్మికులకు అండగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గీత కార్మికుల రక్ష పథకాన్ని రూపొందించిన ఆల్ తెలుగు ప్రజాపార్టీ...

## గౌడ సామాజిక వర్గంలో ఉన్న ప్రతి కుటుంబం లక్షాధికారి కావడమే ఈ పథకం యొక్క లక్ష్యం...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :బహుజన రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ "ఆల్ తెలుగు ప్రజాపార్టీ" ప్రతీ బహుజన కులానికి ఒక అద్భుతమైన పథకంతో ఆయా కులాల అభివృద్ధికి బాటలు వేస్తుందని,తమ పార్టీ మేనిఫెస్టోలో గౌడ సామాజిక వర్గంలోని ప్రతి కుటుంబం లక్షాధికారి కావటానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మికుల రక్ష పథకం దోహదపడుతుందని పార్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని మారిశెట్టి వెంకటేశ్వరరావు సహకారంతో రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ పథకం ద్వారా గౌడ సామాజిక వర్గం వారికి ఎటువంటి ప్రయోజనాలు కలగనున్నాయో తెలిపారు.

ఈ పథకం ముఖ్య లక్ష్యాలు, అంశాలు...

1,గీత వృత్తిదారులకు తాటివనాలు పెంచుటకు ప్రభుత్వ భూములు కేటాయిస్తూ ,వృత్తికి సంబంధించిన పరికరాలను అందించబడును

2 ప్రభుత్వ సారా దుకాణాల స్థానంలో నీరా దుకాణాలు వీరికే కేటాయించబడును

3 నీరా ఫ్యాక్టరీస్ మరియు తాటి బెల్లంతయారీ కేంద్రాలు ఒక్కొక్క జిల్లాలో కోపరేటివ్ పద్ధతుల్లో ఏర్పాటు చేయబడును

4.లక్షల కోట్ల బ్యాంకు రుణాలు ఎగవేసి,దేశము వదిలి పారిపోయే వారికి ఇస్తున్నారు ,అందువలన ఈ సమయంలో ఈ దేశ ఉత్పత్తిలో పాలువంచుకునే వారికి రుణాలు, కోఆపరేటివ్ బ్యాంక్ ద్వారా రూ. 1000/-నుంచి 10 లక్షల రూపాయలు వరకు పావల వడ్డీతో రుణ సదుపాయం.

5. బాల సైంటిస్టులకు ప్రోత్సాహమిస్తూ ,ఒక్క సబ్జెక్టులో 80 శాతం మార్కుల కంటే ఎక్కువ వచ్చిన వారిని ఆయా సబ్జెక్ట్స్ లో ఉన్నత స్థానాలకు ప్రమోట్ చేయడంతో పాటు ఉచిత విద్య కేజీ టు పీజీ .

6.ఉచిత వైద్య సదుపాయాలు మరియు మందులు కూడా సప్లై చేయబడును.ఇంటి వద్దకే వైద్యం

8. ఉద్యోగ కల్పన అన్ ఎంప్లాయ్మెంట్ హామీ పథకంలో బాగంగా ప్రతి విద్యార్థికి ఉద్యోగం వచ్చేవరకు అన్ని రంగాల్లో ఉచితంగా ట్రైనింగు ఇస్తూ వసతి ఆహారం కూడా కల్పించబడును

9. బిసి ల్లో ,ఎస్సీ ల్లో,ఎస్టీల్లో కల్పమని కొన్ని కులాలు ,ఏబిసిడిలుగా చేయుమని మరికొన్ని కులాలు ,25 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నరు.అందుకే సమన్యాయం కొరకు ,అన్ని రంగాల్లో ,రాజకీయ ఉద్యోగ ,ఆర్థిక ,సామాజికసాంస్కృతిక ,రంగాలలో జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్స్ .

10. కోటేశ్వరుడు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడు ,కానీ పేదవాడు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉంటారు ,అందుకే ,పోలీస్ వ్యవస్థ నుంచి రక్షణ గురించి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఆయన తెలిపారు.

# పార్టీలకు కాదు, ప్రభుత్వానికి క్రెడిట్ ఇవ్వండి.. మంత్రులకు నితీశ్ చురక




పాట్నా: ప్రభుత్వం సాధించిన విజయాలను పార్టీలకు ఆపాదించవద్దని బీహార్ సీఎం నితీశ్ కుమార్ అన్నారు. సుమారు ఏడు పార్టీలతో కూడిన ప్రభుత్వంలోని మంత్రులకు ఈ మేరకు చురకలు వేశారు. బీహార్ రాష్ట్ర పవర్ (హోల్డింగ్) కంపెనీ లిమిటెడ్ 11వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సుమారు రూ. 14,000 కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టులను సీఎం నితీశ్ కుమార్ ఆవిష్కరించారు. ఆయన పార్టీ జనతాదళ్ (యునైటెడ్)కు చెందిన విద్యుత్ మంత్రి బిజేంద్ర యాదవ్, కీలకమైన రెవెన్యూ, భూ సంస్కరణల శాఖ కలిగిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అగ్రనేత అలోక్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

# కులం, మతం పేరిట బీజేపీ నయవంచన: ఖర్గే



రాయ్‌పూర్ : కులం, మతం పేరుతో ప్రజలను బీజేపీ మభ్యపెడుతున్నదని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. చత్తీస్‌ఘఢ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సుక్మాలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ కాషాయ పార్టీపై విమర్శలు గుప్పించారు. దేశం కోసం త్యాగాలు చేసిన కాంగ్రెస్‌ను విమర్శించడమే బీజేపీ పనిగా పెట్టుకుందని ఎద్దేవా చేశారు. దేశం కోసం మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలనే త్యాగం చేశారని గుర్తుచేశారు. బీజేపీలో అలాంటి వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించిన ఖర్గే కాషాయ నేతలు ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తారని మండిపడ్డారు.ఆదివాసీ మహిళను రాష్ట్రపతి చేశామని గొప్పలు చెబుతూ బీజేపీ నేతలు ప్రజలను మాయ చేయాలని చూస్తున్నారని అన్నారు. దేశానికి తొలి మహిళా ప్రధానిని కాంగ్రెస్ పార్టీ అందించిందని వారు గుర్తెరగాలన్నారు. బీసీల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని చెప్పారు.

# టీడీపీ - జనసేన ఉమ్మడి మేనిఫెస్టో వాయిదా..



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్సార్‌సీపీని గద్దె దించడమే లక్ష్యం అంటున్న టీడీపీ-జనసేన పార్టీలు పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నాయి.. పొత్తు ప్రకటన తర్వాత పూర్తి స్థాయిలో రెండు పార్టీల ఓటు బ్యాంకు సద్వినియోగం చేసుకోవడంపై దృష్టి పెట్టాయి. దసరా రోజున రాజమండ్రిలో పవన్ కళ్యాణ్-నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ సమావేశంలో ఇదే అంశంపై ప్రధానంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా ముందుకు సాగడంపై ఎక్కువగా చర్చించారు ఇరు పార్టీల నేతలు. ఇక జిల్లా, మండల, గ్రామ స్థాయి వరకూ సమన్వయ కమిటీల ద్వారా రెండు పార్టీల కేడర్ ను ఒకే తాటిపైకి తీసుకొచ్చేలా చర్యలు మొదలు పెట్టారు. అంతిమంగా ఓట్ల బదలాయింపుపైనే ఎక్కువగా దృష్టి పెట్టి ముందుకెళ్తున్నారు. ఇప్పటికే రెండు పార్టీల నుంచి ఎన్నికల్లో సీట్లు ఆశించిన నేతలున్నారు. పొత్తులో భాగంగా ఎవరైనా సీట్లు కోల్పోతే వారికి వేరే పదవులు వస్తాయని ఇప్పటి నుంచే బుజ్జగించే ప్రయత్నాలు కూడా మొదలయ్యాయి. ముందుగా రెండు పార్టీల మధ్య బంధం బలపడితే ఆ తర్వాత ప్రభుత్వంపై ఆందోళనలు చేస్తే విజయవంతం అవుతాయనేది రెండు పార్టీల అభిప్రాయంగా తెలుస్తుంది. ఇక నవంబర్ ఒకటో తేదీన ఉమ్మడి మినీ మేనిఫెస్టో.. నవంబర్ మూడున రాష్ట్ర స్థాయిలో రెండు పార్టీల ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినా.. ఈ రెండు కార్యక్రమాలు వాయిదా పడ్డాయి.

ఉమ్మడి మేనిఫెస్టో నవంబర్ ఒకటిన ప్రకటిస్తామని స్వయంగా నారా లోకేష్ రాజమండ్రిలో ప్రకటించారు. అయితే, పలు కారణాలతో రెండు కార్యక్రమాలు వాయిదా పడ్డట్లు తెలిసింది.

**కారణం ఇదే అంటున్న రెండు పార్టీలు..**

నవంబర్ ఒకటో తేదీన ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించి ఆ తర్వాత ప్రజల్లోకి వెళ్తామని రెండు పార్టీలు ప్రకటించాయి. రాజమండ్రిలో పవన్ కళ్యాణ్-నారా లోకేష్ ఉమ్మడిగా నిర్వహించిన ప్రెస్ మీట్లో మేనిఫెస్టోపై అధికారిక ప్రకటన చేశారు.

# భారత్ బంగ్లా సంయుక్త ప్రాజెక్టులు..

## మోడీ హసీనాలతో ప్రారంభం



అగర్తలా : భారత్ బంగ్లా సంయుక్త ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోడీ, బంగ్లా ప్రధాని షేక్ హసీనా బుధవారం వర్చువల్ పద్ధతిలో ఒకేసారి ప్రారంభించారు. ఇందులో ప్రధానమైనది రైలు అనుసంధాన మార్గం. త్రిపురలోని నిశ్చింతపుర్ , బంగ్లాదేశ్‌లోని గంగాసాగర్ వరకూ సాగుతుంది. ఇరుదేశాల మధ్య సరిహద్దు జిల్లాల ప్రజలకు రైలు ప్రయాణాలకు వీలేర్పడుతుంది. ఇక 65 కిలోమీటర్ల ఖుల్నా మోంగ్లా పోర్టు రైలు లైన్, బంగ్లాదేశ్‌లోని రాంపాల్‌లో మైత్రీ సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ రెండో యూనిట్‌ను కూడా ఇరుదేశాల ప్రధానులు ప్రారంభించారు. త్రిపుర రాజధాని అగర్తలాకు సమీపం నుంచి బంగ్లాదేశ్‌లోని అఖౌరా వరకూ ఉండే సీమాంతర సరిహద్దు రైలు మార్గంతో ఇరుదేశాల మధ్య ప్రయాణ, వాణిజ్య సంబంధాలు మరింతగా ఇనుమడించేందుకు వీలేర్పడుతుంది. ఈ మార్గం వల్ల అగర్తలా చ కోల్‌కతా మధ్య ఢాకా మీదుగా ప్రయాణ కాలం గణనీయంగా తగ్గుతుంది. ఈ రైలు మార్గం ఆరంభం ఇరుదేశాల మధ్య చారిత్రక పరిణామం అని ప్రధాని మోడీ తెలిపారు. ఈ రైలు అనుసంధాన మార్గం ఈశాన్య భారతం, బంగ్లాదేశ్‌ల నడుమ తొలి రైలు అనుసంధాన ప్రక్రియ అని వివరించారు. దీని వల్ల ఇరుదేశాల మధ్య స్నేహసంబంధాలు మరింతగా విస్తరించుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రైలు మార్గం గుండా తొలి రైలు బుధవారం అగర్తలా సమీపంలోని స్టేషన్‌కు చేరుకుంది.

# మండపాల పునరుద్ధరణకు పురావస్తు అనుమతి తీసుకోవాలి: పురందేశ్వరి



తిరుపతి (రాయలసీమ ప్రభన్యూస్ బ్యూరో) : పురావస్తు శాఖ అనుమతి తీసుకోకుండా పురాతన, ప్రాచీన మందిరాలు, మండపాలను తొలగించడం, పునరుద్ధరించడం వంటి చర్యలు మంచిది కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్పష్టం చేశారు. ఈరోజు ఆమె టీటీడీ పునరుద్ధరించ తలపెట్టిన అలిపిరి పాదాల మండపం సమీప పురాతన మండపాన్ని పరిశీలించారు. ఆ సందర్భంగా పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ సవరించిన నిబంధనల మేరకు 75 ఏళ్ల పైబడిన నిర్మాణాలుభారత పురావస్తు శాఖ పరిధిలో ఉంటాయని తెలిపారు. అటువంటిది 550 ఏళ్ల పైబడిన పాదాల మండపం ప్రాంత నిర్మాణాలను పురావస్తు శాఖ అనుమతి లేకుండా ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. తిరుమలలో పురాతన పార్వేట మండపాన్ని తొలగించి ఇష్టానుసారంగా నిర్మాంచారని ఆరోపిస్తూ పునరుద్ధరణ పేరుతో తొలగించడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తుందన్నారు.కనుక అలిపిరి వద్ద మండపాలను తొలగించాలంటే పురావస్తు శాఖ అనుమతితో తీసుకోవాలన్నారు.భక్తులు హుండీలో వేసే కానుకలను సనాతన, ధర్మ పరిరక్షణకే మాత్రమే కేటాయించాలని అంటూ ఒక శాతం నిధులంటూ టీటీడీ నుండి మున్సిపాలిటీకి ఇవ్వడం తప్పుపట్టారు. స్వామి వారి హుండీ నుండి ఒకశాతం నిధులు తీసుకోవడం చాలా దుర్మార్గమని అంటూ ఇటువంటి ప్రయత్నాలపై ఖచ్చితంగా దీనిపై బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ఇంకా ఎస్సీ, ఎస్టీ ప్రాంతాలలోని దేవాలయాల్లో ధూప, దీప నైవేద్యానికి నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

# పల్నాడులో వలసలు

గుంటూరు, నవంబర్ 1, :పల్నాడులో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో కరువు పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత నెల రోజులుగా వర్షం చుక్క కూడా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. మరోవైపు పశుగ్రాసానికి కొరత ఏర్పడింది. వర్షం లేకపోవడంతో పచ్చగడ్డి లభ్యం కావటం లేదు. పొలం గట్లు వెంట పంటలతో పాటు పచ్చగడ్డి పెరుగుతుంది. మరికొన్ని చోట్ల చొప్పను రైతులు వేస్తారు. అయితే వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పచ్చగడ్డి పెరగలేదు. మరోవైపు చొప్ప కూడా ఎండిపోయింది. ఈ పరిస్థితుల్లో ఎండుగడ్డి కొనక తప్పటం లేదు.పల్నాడు ప్రాంతంలో ఈ ఏడాది వరి సాగు లేదు. సాగర్ కుడి కాలువ కింద వరి సాగు చేయవద్దని ప్రభుత్వం సూచించింది. దీంతో వరి సాగు పూర్తి స్థాయిలో లేదు. నీటి వసతి ఉన్న బోర్లు, చెరువుల కింద మాత్రమే వరిని రైతులు పండిస్తున్నారు. ఇప్పుడప్పుడే ఎండు గడ్డి వచ్చే పరిస్థితులు లేవు. ఈక్రమంలోనే తెలంగాణ ప్రాంతం నుండి ఎండుగడ్డిని తీసుకొచ్చి పల్నాడు ప్రాంతంలో విక్రయిస్తున్నారు. ముఖ్యంగా బొల్లాపల్లి మండలంలో ఎండుగడ్డి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. లారీల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ, నల్గొండ ప్రాంతం నుండి ఎండుగడ్డిని తీసుకొచ్చి బొల్లా పల్లి మండలంలో విక్రయిస్తున్నారు. రైతులు కూడా పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. లారీ వచ్చిన అరగంటలోనూ ఎండు గడ్డి అమ్మకం అయిపోతుందినాలుగు రోజుల క్రితం వరకూ 20 కేజీల ఎండుగడ్డి 250 రూపాయల ధర పలకగా నిన్నటి నుండి మాత్రం 200 వందలకే విక్రయిస్తున్నారు. తమ పొలాల్లో పచ్చి గడ్డి లేదని తప్పనిసరి పరిస్థితుల్లో ఎండుగడ్డిని కొని పశువులను కాపాడుకుంటున్నామని రైతులు అంటున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ నుండి పశుగ్రాసం పెద్ద ఎత్తున పల్నాడు ప్రాంతంలో విక్రయించేందుకు కొంతమంది ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో లారీలు పల్నాడు బాట పట్టాయి.

# టార్గెట్.... కడప

కడప, నవంబర్ 1, :ఉమ్మడి కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ పలువురు అభ్యర్థులను మార్చేందుకు కసరత్తు చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా ఉమ్మడి కడపలో ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలన్న తలంపుతో టీడీపీ అభ్యర్థుల ఎంపికలో రకరకాల అర్హతలను పరిశీలిస్తోంది. ప్రధానంగా అర్థ బలం ఉన్నవారికి ప్రాధాన్యం ఇచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికార పార్టీ వచ్చే ఎన్నికల్లో విపరీతంగా ఖర్చు చేస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో తెలుగుదేశం కూడా అందుకు దీటుగా సిద్ధమవుతున్నట్లు సమాచారం. దీంతో బరిలో దించబోయే అభ్యర్థుల ఆర్థిక స్థితిగతులను పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వుడ్ నియోజకవర్గాలపైనా దృష్టి సారిస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో




జిల్లాలో అధికార వైసీపీని దీటుగా ఎదుర్కొని మెరుగైన ఫలితాలు సాధించాలన్న వ్యూహంతో ఉన్న తెలుగు దేశం పార్టీ.. అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. కొన్ని చోట్ల గతంలో పోటీ చేసిన వారినే వచ్చే ఎన్నికల్లో బరిలో దింపే అవకాశాలు ఉండగా.. మరి కొన్ని చోట్ల కొత్త వారిని పోటీ చేయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఇప్పటికే జమ్మలమడుగులో కొత్త అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని ప్రకటించగా, ప్రొద్దుటూరు, కడప అసెంబ్లీ స్థానాలకు కొత్త ఇన్చార్జిలను ప్రకటించారు. దీంతో దాదాపు వీరే అభ్యర్థులుగా ఖరారవుతారని ప్రచారం సాగుతోంది. వీటితో రిజర్వుడు నియోజకవర్గాలైన రైల్వేకోడూరు, బద్వేలు నియోజకవర్గాల్లో కూడా వచ్చే ఎన్నికల్లో కొత్త అభ్యర్థులనే పోటీ చేయించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. దీంతో గతంలో పోటీ చేసిన అభ్యర్థులు, కొత్తగా టికెట్లు ఆశించే వారు ఎవరి స్థాయిలో వారు టిక్కెట్ల కోసం ప్రయత్నాలు చేస్తుండడం ఆ పార్టీలో ఆసక్తి రేపుతోంది.జిల్లాలోని రెండు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలైన బద్వేలు, రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో కూడా ఆర్థిక అర్హతను పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రెండు చోట్ల కూడా పాత అభ్యర్థులతోపాటు కొత్తగా ఆశించే వారిని పరిశీలనలోకి తీసుకుంటున్నారు. గత ఎన్నికల్లో బద్వేల్ నుంచి డాక్టర్ రాజశేఖర్ పోటీ చేశారు. ఆయన అప్పట్లో ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని శిరోధార్యంగా ఉన్నారు. ఆయన ఇప్పుడు మళ్లీ టికెట్ ఆశిస్తున్నప్పటికీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో పని చేసిన రోషన్న అనే వ్యక్తిని అభ్యర్థిగా ఖరారు చేస్తారని ఊహాగానాలు సాగుతున్నాయి. ఇదే జరిగితే డాక్టర్ రాజశేఖర్ తీవ్ర అసంతృప్తికి గురయ్యే అవకాశాలు లేకపోలేదు.రైల్వే కోడూరులో అయితే గత ఎన్నికల్లో పంతగాని నరసింహ ప్రసాద్ దేశం అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పట్లో ఆయన ఓడిపోయినప్పటికీ నియోజకవర్గంలో గట్టిగా పని చేస్తున్నారు. అయితే ఇక్కడ కూడా ఇద్దరు మహిళలు దీప్తి, రేవతి టికెట్ కోసం తెరపైకి వచ్చారు. వీరిలో ఒకరు ఆర్థికంగా స్థితిమంతులని సమాచారం. రిజర్వుడు నియోజకవర్గమైన ఇక్కడ ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా స్థానిక కింగ్ మేకర్ల అభిప్రాయాలు కూడా ప్రధానమవుతాయి. ఈ నేపథ్యంలో రైల్వేకోడూరులో దేశం టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

# కోడికత్తి కేసు కొలిక్కి వచ్చేనా..?



విశాఖపట్టణం, నవంబర్ 1, :కోడి కత్తి కేసులో న్యాయవిచారణలో జాప్యం కారణంగా ఎందరో ఏ నేరం చేయని వారు సైతం రిమాండ్ లో జైళ్ళలో మగ్గుతున్నారు. విలువైన జీవితాలను కోల్పోతున్నారు. ఈ రోజున దేశంలోని న్యాయస్థానాల్లో లక్షలు కాదు కోట్లలో కేసులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ కేసులకు సంబంధించి ఎంత మంది నిర్దోషులు నిదితులుగా విచారణ ఎదుర్కుంటున్నారో రోజులు, నెలలు, సంవత్సరాలుగా, జైళ్లలో మగ్గుతున్నారో లెక్కలేదు. ఈ మధ్యనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యాయం పొందడం ఆలస్యం కావడం ఈ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటని అన్నారు. చట్టంలో సంక్లిష్టతలను తొలిగించి, అందరికీ అర్థమయ్యే విధంగా, చట్టాలను ప్రాంతీయ భాషల్లోకి అనువదించడంతో పాటుగా, సులభతర న్యాయం ఈజ్ ఆఫ్ జస్టిస్ లక్ష్యంగా చట్టాలను సవరించ వలసిన అవసరం ఉందని మోడీ అన్నారు. అలాగే,భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ అనేక సందర్భాలలో పెండింగ్ కేసుల విషయంలో విచారం వ్యక్తం చేశారు. ఒక సందర్భంలో 1970ల నాటి కేసులు కూడా ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, జుడిషియల్ క్లాక్ పదేళ్ళు ముందుకు పరుగులు తీయాలని అన్నారు. అయితే, వాస్తవంలో ఏం జరుగుతోందో జుడిషియల్ క్లాక్ ఎంత వేగంగా కదులుతుందో, చూస్తూనే ఉన్నాం. అది కూడా ఎక్కడో కాదు. మన ఆంధ్ర ప్రదేశ్ లోనే చూస్తున్నాం. 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రెండు కీలక నేరాలు తెరపై కొచ్చాయి. అందులో ఇకటి అప్పటి విపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన 'కోడికత్తి' దాడి కేసు రెండోది అదే జగన్ రెడ్డి బాబాయ్, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి మర్డర్ కేసు. ఈ రెండు కేసులు కూడా రాజకీయాలతో ముడి పడినవే. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసినవే. అయినా ఈ కేసుల్లో ఇంతవరకు దోషులెవరో తేలలేదు. నిజానికి, బాబాయ్ మర్డర్ కేసుతో పోలిస్తే, కోడి కత్తి కేసు చాలా చాలా చిన్న కేసు. అయినా, బాబాబ్ మర్డర్ కేసులో ఎనిమిదవ నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ, వైఎస్ అవినాష్ రెడ్డికి న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది, అదే కేసులో ఏడవ నిందితుడు,అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి న్యాయస్థానం హెల్త్ గ్రౌండ్ పై బెయిల్ మంజూరు చేసింది. ఆయన విడుదలయ్యారు. వివేకా హత్య కేసుతో పోలిస్తే, కోడికత్తి కేసు చాలా చిన్న కేసు. కాదు కాదు వివేకా హత్య కేసుతో పోలిస్తు కోడికత్తి కేసు అసలు కేసే కాదు. అయినా ఐదేళ్ళ క్రితం వైజాగ్ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై దాడికి పాల్పడ్డ నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ కు మాత్రం ఇంతవరకు బెయిల్ రాలేదు. దీంతో దాదాపు ఐదేళ్లుగా బెయిల్ లేకుండా అతను జైల్లోనే మగ్గిపోతున్నారు. ఇదెక్కడి న్యాయం? కానీ న్యాయశాస్త్ర మూల సూత్రం, (జస్టిస్ డిలేడ్ ఈజ్ జస్టిస్ డెనీడ్)కు మాత్రం ఈ జాప్యం పూర్తిగా విరుద్ధం. ఇక్కడ ఇంకో దుర్మార్గం, మహా దుర్మార్గం ఇంకొకటుంది. ఈ కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి కోర్టుకు హాజరై వాంగ్మూలం ఇస్తే సరిపోతుందని, కానీ జగన్ రెడ్డి ముందుకు రాకపోవడంతో శ్రీనుకు బెయిల్ రావడం లేదని అతని కుటుంబం, లాయర్ ఆరోపిస్తున్నారు.అవును ముఖ్యమంత్రి చాలా బిజీగా ఉంటారు, కానీ, ఎక్కడో ఇంగ్లాండ్ లో చదువుకుంటున్న తమ బిడ్డలను చూసోచ్చేందుకు.. అక్కడ జరిగే వేడుకల్లో పాల్గొని వారితో ఆనందం పంచుకునేందుకు సమయం చిక్కిన ముఖ్యమంత్రికి, పక్కనే ఉన్న జగన్ రెడ్డి ఇష్ట నగరం వైజాగ్ వెళ్లి, కోర్టులో వాగ్మూలం ఇచ్చే సమయం లేదా అన్నది శ్రీను తల్లి తండ్రులే కాదు , సామాన్యులు కుడా అడుగుతున్న ప్రశ్న.

# టీడీపీ...బ్యాక్ స్టెప్ ఎందుకు..?

గుంటూరు, నవంబర్ 1, : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురయ్యే ప్రతికూల ఫలితాలు ఆంధ్రాలో ప్రభావం చూపకూడదనే ఉద్దేశంతోనే ఎన్నికలకు దూరంగా ఉండాలని టీడీపీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. 2018 ఎన్నికల్లో 13 స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు పోటీ చేశారు. నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమితో టీడీపీ జత కట్టింది. 13 స్థానాల్లో పోటీ చేసిన టీడీపీ 2 స్థానాల్లో మాత్రమే గెలిచింది. 2018లో పోలైన ఓట్లలో మొత్తం ఓట్లలో మూడున్నర శాతం ఓట్లకు తెలుగుదేశం పార్టీ పరిమితం అయ్యింది.2018 ఎన్నికల్లో 99 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ 19స్థానాల్లో గెలుపొందింది. 6 స్థానాల్లో డిపాజిట్లు కూడా కోల్పోయింది. 34.54శాతం ఓట్లను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. మరోవైపు అధికారాన్ని దక్కించుకున్న బిఆర్ఎస్ 88 స్థానాల్లో గెలుపొందింది. 47శాతం ఓట్లను దక్కించుకుంది.2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఏపీలో టీడీపీ 175 స్థానాల్లో పోటీ చేసినా 23స్థానాల్లో మాత్రమే గెలిచింది. వైసీపీ 151 స్థానాలను దక్కించుకుంది. టీడీపీ 39.17శాతం ఓట్లు, వైసీపీకి 49.55శాతం ఓట్లు వచ్చాయి. 2019లో ఏపీలో ఘోరమైన పరాజయం పాలవడానికి తెలంగాణ ఎన్నికలు కూడా ప్రభావం చూపించాయని టీడీపీ భావిస్తోంది.గత ఎన్నికల్లో 3.51శాతం ఓట్లకు మాత్రమే పరిమితం కావడంతో ఈసారి పోటీ చేసినా ఓటమి తప్పదనే అంచనాకు రావడంతోనే పోటీ నుంచి విరమించుకుందని చెబుతున్నారు. తెలంగాణలో ఓటమి పాలైతే ఏపీలో కూడా ఆ ప్రభావం ఉంటుందని టీడీపీ అనుమానించింది. ప్రత్యర్థులకు విమర్శించే అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే పోటీ నుంచి సైలెంట్గా తప్పుకుంది.మరోవైపు ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో భాగస్వామి కోసం టీడీపీ ఎదురు చూస్తోంది. కేసీఆర్తో జత కట్టే పరిస్థితులు లేకపోవడంతో కాంగ్రెస్తోనైనా సఖ్యతగా ఉండాలని ఆ పార్టీ ముఖ్యులు భావిస్తున్నారు.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ నుంచి పోటీ తప్పుకుని ఓటు చీలనివ్వకుండా చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ అవకాశాలను మెరుగుపరచాలని భావించినట్టు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత తొలిసారి ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవడం ద్వారా ఉనికిని ప్రశ్నార్థకం చేసుకున్నారనే వాదన కూడా లేకపోలేదు.

# రిషికొండకు అటవీ పర్యావరణశాఖ గండం

విశాఖపట్టణం, నవంబర్ 1, :రిషికొండపై ఉల్లంఘనలు జరిగాయన్న పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో హైకోర్టు నియమించిన కమిటీ పరిశీలించి అనుమతికి మించి తవ్వకాలు జరిపి.. నిర్మాణాలు జరిపినట్లుగా నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని.. ఎటువంటి చర్యలు తీసుకున్నారో మూడు వారాల్లోగా చెప్పాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. అదే సమయంలో.. సుప్రీంకోర్టుకు ఏపీటీడీసీ హామీ ఇచ్చినట్లుగా గతంలో నిర్మాణాలు ఉన్న చోటనే నిర్మించారో లేదో పరిశీలించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈ అంశంపై గతంలో హైకోర్టు విచారణ జరిపింది. హైకోర్టు నియమించిన కమిటీ పరిశీలన జరిపి నివేదిక ఇచ్చింది. తర్వాత కేసు విచారణకు రాలేదు. అదే సమయంలో విశాఖకు మకాం మారుస్తున్నాననంటూ జగన్ రెడ్డి ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీ జగన్ రెడ్డి ఉండటానికి రిషికొండపై కొత్తగా కట్టిన భవన బాగుంటుందని రిపోర్టు ఇచ్చేందుకు సిద్ధమయింది. అందుకే గతంలో పిటిషన్లు వేసిన వారు.. హైకోర్టులో మరోసారి పిటిషన్ వేశారు. అక్కడ ప్రభుత్వం భవనాన్ని ప్రారంభిస్తోందని ..సీఎం అక్కడ క్యాంప్ ఆఫీస్ పెట్టేందుకు సిద్ధమయ్యారని తమ పిటిషన్లపై విచారణ చేయాలని కోరారు. దీంతో హైకోర్టు మళ్లీ విచారణ చేపట్టి తాజా ఆదేశాలు జారీ చేసింది. పర్యావరణ నిబంధనలు అన్నింటినీ ఉల్లంఘించి రుషికొండలో తవ్వకాలు జరుపుతున్నారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ప్రభుత్వం మాత్రం అనుమతి ఉన్న వరకే తవ్వుతున్నామని వాదించింది. కానీ 9.88 ఎకరాలకు అనుమతి ఇస్తే, 20 ఎకరాల్లో తవ్వకాలు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాదులు హైకోర్టుకు మ్యాపులు సమర్పించారు.

విచారణలో అనుమతి ఇచ్చిన దాని కన్నా మూడు ఎకరాలు అదనంగా తవ్వామని అంగీకరించింది. కానీ అంతకు మించి తవ్వారని పిటిషనర్లు వాదించడంతో సర్వేకు ప్రభుత్వం ఆదేశించింది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ సజావుగా సర్వే నిర్వహించి నివేదిక సమర్పంచింది.కోస్టల్ రెగ్యులేషన్ జోన్కి విరుద్ధంగా విశాఖజిల్లా, చినగదిలి మండలం, ఎండాడ గ్రామం పరిధిలోని సర్వేనెంబరు 19లో రుషికొండను తవ్వేయడంతో పాటు చెట్లను తొలగిస్తున్నారని పేర్కొంటూ విశాఖ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన నాయకుడు పీవీఎన్ఎన్ మూర్తి యాదవ్ వేర్వేరుగా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. అనుమతులకు మించి కొండను తవ్వేశారని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ భవనాల్లోనే సీఎం క్యాంప్ ఆఫీస్ పెట్టాలనుకోవడంతో కేంద్ర అటవీ వర్యావరణ శాఖ తీసుకుబోయే చర్యలు కీలకంగా మారనున్నాయి.

# గంజాయి మొక్కలకు అనుమతివ్వండి...

విశాఖపట్టణం, నవంబర్ 1,:ప్రకృతి అందాలకు, ఆకుపచ్చని కాఫీ తోటల సౌందర్యానికి నిలయమైన ఏజెన్సీ ప్రాంతాలు గంజాయి కేంద్రాలుగా మారుతున్నాయి. మన్యం ప్రాంతాల్లో అడవి అందాల మాటున గంజాయి సాగు ఏటేటా విస్తరిస్తోంది. ఏజెన్సీలో ఒక్కప్పుడు గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగించే వారు. కొండకోనల్లో దొరికే అటవీ ఉత్పత్తులను సేకరించి పొట్టపోషించుకునే వారు. అయితే స్మగ్లర్లు వారిని గంజాయి సాగువైపు మళ్లించారు. ఒక్క విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో వేల ఎకరాల్లో గంజాయి సాగు అవుతోందని అంచనా. దక్షిణ భారతంలో గంజాయి రవాణాకు విశాఖ మన్యం అనువైన ప్రాంతం కావడంతో స్మగ్లర్లు విశాఖ మన్యంను టార్గెట్ చేసుకున్నారు. తమిళనాడు, కేరళ నుంచి వచ్చి గిరిజనులతో గంజాయి సాగు చేయిస్తున్నారు. ఏటా 5 వేల కోట్లకుపైగా గంజాయి స్మగ్లింగ్ జరుగుతోందని అంచనా. అధికారులు ఎంత పకడ్బందీ చర్యలు తీసుకున్న గుట్టు చప్పుడు కాకుండా గంజాయి రవాణా జరుగుతోంది. అడ్డదారిలో అడ్డగోలుగా సంపాదించడానికి అలవాటు పడ్డవారు గంజాయిని అక్రమంగా తరలిస్తూ సోమ్ము చేసుకుంటున్నారు. ఈ దందా అరికట్టటం పోలీసులకు పెద్ద సవాల్గా మారిపోయింది. అంబులెన్స్, బొగ్గు లారీ, ఇటుకల లారీ ఇలా గంజాయి స్మగ్లర్లు రూటు మార్చి అర్థం కాకుండా ఇతర రాష్ట్రాలకు సైతం విశాఖ ఏజెన్సీ నుంచి గంజాయి తరలిస్తున్నారు. వాటిని ఎప్పటిప్పుడు ఎక్సైజ్ పోలీసులు అడ్డుకుంటూ గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నారు. విశాఖ జిల్లా పాడేరు ఏజెన్సీలో పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతోంది. మరి కొందరు ఆదాయం కోసం ఏకంగా ఇళ్లలోనే గంజాయి మొక్కలు పెంచుతున్నారు. పర్మిషన్ ఇస్తే గంజాయి పండిస్తామంటూ అయితే విశాఖకు చెందిన జనజాగరణ సమితి డిమాండ్ గురించి తెలిస్తే ముక్కున వేలేసుకోవాల్సిందే. వైజాగ్ ప్రాంతంలో గంజాయి సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 15 వేల ఎకరాల్లో గంజాయి పంట సాగు చేస్తున్నారని. ఒక్కో ఎకరాకు ఏడాదికి రూ.4 లక్షల పెట్టుబడి పెడితే రూ.40 లక్షల ఆదాయం వస్తుందని తెలిపింది. ప్రపంచంలోనే రైతులకు అత్యధిక ఆదాయం ఇచ్చే పంట గంజాయి అని. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి ఇచ్చి, రైతులను అప్పుల నుంచి బయటపడేయాలని కోరింది.వైజాగ్ – గంజాయి సాగుకు ప్రభుత్వాలు అనుమతి ఇవ్వాలని విశాఖలోని జనజాగరణ సమితి డిమాండ్ చేసిందిరాష్ట్రంలో ప్రతి సంవత్సరం



15 వేల ఎకరాల్లో గంజాయి పంట సాగు చేస్తున్నారు. ఒక్కో ఎకరాకు ఏడాదికి రూ.4 లక్షల పెట్టుబడి? గంజాయి మొక్క పెంచడమే నేరం. తెలుగు రాష్ట్రాల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఆదాయ వనరుగా మారింది. తెలుగు రాష్ట్రాల పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు చేసి గంజాయి రవాణాను అడ్డుకుంటున్నారు. గంజాయి సాగు చేస్తున్నట్లు తెలిస్తే అక్కడికి వెళ్లి వాటిని నాశనం చేస్తున్నారు. అయినా వారి కళ్లు గప్పి చాలా చోట్ల గంజాయి సాగు జరుగుతూనే ఉంటుంది. పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహిస్తూ కొంతవరకు అడ్డుకట్ట వేయగలుగుతున్నా.. దొరికే దాని కంటే సరిహద్దులు దాటి వెళ్లేదే ఎక్కువగా ఉంటాయి. గంజాయి సాగవ్వకుండా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయి. సాగు, విక్రయం, సరఫరా చేసే వారిపై పోలీస్, ఎక్సైజ్ అధికారులు నిఘా పెడుతున్నారు. గతంలో గంజాయి సాగు చేసిన వారి వివరాలు ఆరా తీస్తున్నారు. వారిని సన్మార్గంలో నడిపించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందుకోసం ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ, తండాలు, పట్టణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గంజాయి సాగుతో ప్రజలకు కలిగే ఇబ్బందులు, యువతపై ప్రభావం, రైతులకు కలిగే నష్టాలు, సంక్షేమ పథకాలపై ప్రభావం చూపే అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.ది.01.11.2023వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జాతీయ జెండాను ఎగుర వేసి జెండాకు వందనం చేసి, అనంతరం "మాతెలుగు తల్లి" రాష్ట్ర. గీతాన్ని పోలీస్ అధికారులు సిబ్బందితో ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు గారు 25 సంవత్సరాల వయస్సులోనే మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు కృషిచేసిన మహనీయుడని, ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి అని పేర్కొన్నారు..

## సీఐడీ చీఫ్ సంజయ్, ఏఏజీ పొన్నవోలుపై చర్యలకు హైకోర్టులో పిటిషన్



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్, అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిపై చర్యలకు ఆదేశించాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. స్కిల్ కేసు దర్యాప్తులో ఉండగా ప్రెస్‌మీట్లు పెట్టారంటూ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సత్యనారాయణ పిటిషన్ వేశారు.. ప్రెస్‌మీట్లతో ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆయన తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. ఆర్టీఐ ద్వారా వివరాలు అడిగినా ఇవ్వట్లేదని తెలిపారు. కోర్టు అనుమతితో మరోసారి ఆర్టీఐ ద్వారా వివరాలు అడగాలని.. ప్రజాధనం ఎంత వృథా అయిందో తెలపాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం వచ్చే వారానికి వాయిదా వేసింది..

## ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్న చంద్రబాబు.. దిష్టి తీసిన భువనేశ్వరి


అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి :తెదేపా అధినేత చంద్రబాబు ఉ



ండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం 4.40 గంటలకు రాజమహేంద్రవరంలో బయలుదేరిన చంద్రబాబు..బుధవారం ఉదయం 5 గంటలు దాటాక ఉండవల్లి చేరుకున్నారు. నివాసానికి చేరుకోగానే చంద్రబాబుకు సతీమణి నారా భువనేశ్వరి హారతిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆమె దిష్టి తీశారు. మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని గుమ్మడికాయలు కొట్టారు..

## కేశినేని భవన్ వద్ద కేశినేని శ్వేత ఆధ్వర్యంలో నారా చంద్రబాబుకు ఘనస్వాగతం..

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :బెంజిసర్కిల్ నుంచి బయలుదేరిన చంద్రబాబు కాన్వాయ్ ఉదయం 5.15గంటల ప్రాంతంలో బందరు రోడ్డు మీదుగా కేశినేని భవన్ వద్దకు చేరుకుంది.కేశినేని భవన్ వద్ద టీడీపీ నేత కేశినేని శ్వేత నేతృత్వంలో జగ్గయ్యపేట



మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, పశ్చిమ నియోజకవర్గ నాయకులు బేగ్ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఘనస్వాగతం పలికారు..52 రోజుల తర్వాత నారా చంద్రబాబు నాయుడు గారిని చూసి భావోద్వేగానికి లోనైనా కేశినేని శ్వేత – నేను బాగానే ఉన్నా మీరు జాగ్రత్త అమ్మ అని శ్వేత కు ధైర్యం చెప్పిన చంద్రబాబు..చంద్రబాబునాయుడును స్వాగతిస్తూ కాగడాలతో ప్రదర్శన నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు..నిన్న సాయంత్రం 4.15గంటలకు రాజమండ్రి జైలు వద్దనుంచి బయలుదేరి 13గంటలుగా నిర్విరామంగా ప్రయాణిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు..జై చంద్రబాబు, జై తెలుగుదేశం నినాదాలతో మారుమోగిన కేశినేని భవన్ పరిసరాలు..ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, పశ్చిమ నియోజకవర్గ నాయకులు %వీ.నా%. బేగ్, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణ,ఏ. కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణా రెడ్డి, నందిగామ నాయకులు దాసరి ప్రభు, సుకాసి సరిత, యాంద్రాతి మాధవి,గండూరి మహేష్, అమానుల్లా, పరిశపోగు రాజేష్, కార్యాలయ కార్యదర్శి సారెపల్లి రాధాకృష్ణ,కోనేరు రాజేష్,అద్దేపల్లి శివ, ప్రప్పుల చంద్ర పెద్ది మరియు టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

## జనసేన పార్టీ నూతన కమిటీ నియామకం



ఉండి, నవంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి నియోజకవర్గంలోని ఉండి మండలం ఉండి గ్రామ జనసేన పార్టీ నూతన కమిటీని ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు బుధవారం ప్రకటించారు. ఉండి మండల జనసేన పార్టీ అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా పెదపాటి నాగవెంకట శివప్రసాద్, కంకణాల బాలకృష్ణలను, ప్రధాన కార్యదర్శులుగా మోపిదేవి హరి, కొల్లి వినయ్, నల్లమాటి రమేష్, కంది దుర్గాప్రసాద్ లను, కార్యదర్శులుగా కన్నేటి శివసాయి, దూది శివ దుర్గాప్రసాద్, సత్తవరపు మురళీకృష్ణ, కోరాడ శ్యామ్, కొట్టడ దుర్గారావు, మాదే గొల్లరాము, వంకా సాయి బాబు, బండారు సాయికుమార్, ఇల్లాపు రాంబాబు లను, మరో 14 మందిని సంయుక్త కార్యదర్శులుగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు నియమించినట్లు జుత్తిగ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను జుత్తిగ నాగరాజు, పలువురు జనసేన పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉండి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఎడవల్లి వెంకటేశ్వర రావు, కాళ్ల మండల అధ్యక్షుడు ఎరుబండి రామాంజనేయులు, ఆకివీడు మండల అధ్యక్షుడు అల్లాడి బాలాజీ, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

భీమవరం, నవంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్న పట్టణంలోని 6 వార్డు బొక్కా వారిపాలెం నుంచి ప్రారంభించారు. ఈసందర్భంగా



తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రాజమండ్రి మహానాడు బహిరంగసభలో తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించిన ఎన్నికల మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ లబ్ధిదారులను ఆన్లైన్లో నమోదుచేసి భవిష్యత్తు గ్యారెంటీ సర్టిఫికెట్లను అందజేస్తున్నామని తెలిపారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ జనసేన నాయకుల ఉమ్మడి ప్రణాళికతో త్వరలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ రానున్న ఎన్నికలలో ఉమ్మడి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయనున్నామని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వీరవాసరం మండలం నేలపోగుల గ్రామం, భీమవరం పట్టణం బొక్కవారిపాలెం భీమవరం మండలం దిరుసుమూరు గ్రామాలలో భవిష్యత్తుకు గ్యారెంటీ లబ్ధిదారుల ఎంపిక లాంఛనంగా ప్రారంభించామని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, గూడూరి సుబ్బారావు, నాయకులు మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమబేగం, గంధం రాధ, ఎద్దు ఏసు పాదం, మెంటే గోపి, మైలాబత్తుల ఐజాక్ బాబు, బొక్క చంద్రమోహన్, పాల శ్రీరామదాసు, చెల్లబోయిన సుబ్బారావు, బొక్క సూరిబాబు, చల్లబోయిన గోవింద్, గూడూరి రమేష్, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, ఎండి ఫిరోజ్, యలమంచిలి శ్రీనివాస్, కాసాని దుర్గారావు, కాపా అమర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల పట్ల తెలుగు మహిళల హర్షం



నరసాపురం, నవంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు మధ్యంతర బెయిలు ఇచ్చిన సందర్భంగా 52 రోజులు రిమాండ్ అనంతరం చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదలైన సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం డాక్టర్ రాజలక్ష్మి తన నివాసంలో తెలుగు మహిళల సమక్షంలో చంద్రబాబు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేకు కట్ చేసే మహిళా నేతలకు తినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వైసీపీ నేతలు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలులో ఉంచినా చివరకు నిజమే గెలిచిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును 52 రోజులపాటు జైలులో ఉంచిన ముఖ్యమంత్రి జగన్ దీనికి భవిష్యత్తులో తగినమూల్యం చెల్లించక తప్పదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి తాయారు, మాజీ కౌన్సిలర్ బోరా చిన్నాయమ్మ, పుప్పాల ఉమా మహేశ్వరి, బండి స్వర్ణలత, రంగినీడి భరణి, సుంకర రాజకుమారి, దేవి, రాధిక, మాధవి తదితరులు పాల్గొన్నారు.


## ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఉమ్మడి జనసేన - టిడిపి

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 1: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాన్ గారి ఆశయాలతో జనసేన భీమిలి ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం తగరపువలస అంబేద్కర్ కూడలి వద్ద 1వ వార్డ్




జనసేన – తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఉమ్మడి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగానికి ప్రతీక ఈ ఆంధ్ర రాష్ట్రమని జనసేన నాయకులు నక్కా శ్రీధర్ తెలిపారు. 1వ వార్డు తెలుగుదేశం అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రస్తుత అధికార పార్టీ కక్ష పూరిత రాజకీయాలు చేస్తూ అధోగతిపాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నాయకులు నవిరి రాజు, పిట్టా సురేష్, గుడివాడ కిరణ్, సదానంద్, శ్రీకాంత్, నరవ రామారావు, దేవుళ్ళు, స్వరాజ్, సుబ్బారావు, నీలపు శంకర్, ఆకుల శివ, వెంకటేష్, అప్పలరాజు, వెంకట్, లోవరాజు, హేమంత్, రాజు, వినయ్ మరియు ఉమ్మడి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోల్ మేనేజ్మెంట్ మరియు సోషల్ మీడియా కన్వీనర్‌గా కొత్త రోజు శ్రీనివాసచారి



నందిగామ నవంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధిపట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌ మ్య కార్యాలయం నందు బుధవారం పట్టణ పోల్ మేనేజ్మెంట్ మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కత్తురోజు శ్రీనివాసాచారిని మాజీ శాసనసభ్యురా లు తంగిరాల సౌమ్య ప్రకటించారు ఈమేరకుసౌమ్యకి కత్తురోజు శ్రీనివాసాచారి హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేశారు ఈకార్యక్రమంలో పట్టణ తెదేపా కౌన్సిలర్లు తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి మఠానికి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంజూరు




ప్రజా పాలన ప్రతినిధి బ్రహ్మంగారిమఠం: బ్రహ్మంగారి మఠానికి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) మంజూరైనట్లు జనరల్ మేనేజర్ రాజా మని తెలిపారు. బుధవారం ఆమె ఎంపీపీ వీర నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బ్యాంకు ఏర్పాటుకు కావాల్సిన స్థలం విషయంపై ఎంపీపీ తో చర్చించారు. త్వరలోనే బ్రహ్మంగారిమఠంలో డిసిసిబి బ్యాంకును ఏర్పాటు చేస్తామని జిఎం తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వీరబ్రహ్మం, మేనేజర్ నరసయ్య తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయమా? లేక ఫంక్షన్ హాలా ?




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 1:ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన మండల కార్యాలయాలయంలో అధికారులకు ఫంక్షన్ హాల్ వలె మారాయని స్థానికులు అంటున్నారు .పద్మనాభం మండలంలో వెంకటాపురం సెక్రటరీ పుట్టినరోజు వేడుకలు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి వివిధ పంచాయతీలకూ చెందిన సెక్రటరీలు కొంతమంది మండల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొనడం విశేషం, డ్యూటీ సమయాల్లో పనులు మాని వేడుకలు నిర్వహించుకోవడం ఏంటని పలువురు వాపోతున్నారు . కార్యదర్శి జన్మదిన వేడుకలు జరుపుకుంటే వేరొక చోట జరుపుకోవాలని స్వయంగా ఎంపీడీవో పిలిచి కార్యదర్శి వేడుకలు జరిపించడం చర్చినియంచంగా మారింది.ఇకనైనా ఇటువంటి కార్యక్రమాలు డ్యూటీ సమయాల్లో కాకుండా ఇతర సమయాల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో కాకుండా వేరేచోట నిర్వహించుకోవాలని రాను రాను ప్రభుత్వ కార్యాలయాలు ఫంక్షన్ హాల్ల మారుతున్నాయని పలువురు వాపోతున్నారు .ఇది ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతారహిత్యానికి విరుద్ధ నిదర్శనమని అంటున్నారు.

## ఆత్మహత్య చేసుకున్న మాజీ సైనికుని భార్య

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 1: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం పోలీస్ స్టేషన్ సిఐ సన్యాసినాయుడు ఇచ్చిన వివరాల ప్రకారం పడాల ఉదయలక్ష్మి భర్త సూరిబాబు కృష్ణా జిల్లా వాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు వివరాల్లోకి వెళ్తే రేవిడి గ్రామం లో మాజీ సైనిక ఉద్యోగి అయిన బత్తుల కనకరాజు భార్య మంగళవారం రాత్రి సుమారు పది గంటల సమయంలో అనుమానాస్పద%శీ%గా ఫ్యానుకు ఉరివేసుకున్నట్లు ఇరుగు పొరుగు వారు సమాచారం ఇవ్వగా. మృతురాలు తల్లి ఉదయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతురాలు భర్త కనకరాజు మరియు అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పదవి మరింత బాధ్యతను పెంచింది



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 1: ఆనందపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడిగా భీమిలి ఇన్చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల అలాగే ఆనందపురం మండల నాయకులు, తనపై నమ్మకంతో ఈరోజు ఈ స్థానంలో ఉన్నందుకు గౌరవంగా ఉందని ఆనందపురం మండలం జనసేన పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు విశాలాంధ్రతో మాట్లాడుతూ అధ్యక్ష పదవి మరింత బాధ్యతను పెంచిందని మండలంలో జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి మండల నాయకులు వీర మహిళలు జనసైనికులు వారి సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్తానని అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పై పోరాటానికి జనసేన పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని, పదవి అంటే అలంకారం కాదని బాధ్యతని, మండల కమిటీ నాయకులు సహకారంతో పార్టీని, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి, అందరూ సహకరించాలని , అందరికీ అందుబాటులో ఉండాలని , పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ప్రెసిడెంట్ అప్పలరాజు తెలిపారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 02, నవంబరు 2023

# చిక్కుముడులు విప్పకుండా నదుల అనుసంధానమా?!

బిడ్డ పోయినా పురిటి వాసన పోలేదన్నట్లుంది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరు. దక్షిణాదిలో పాగా వేయాలని తమిళనాడులో అన్నాడీఎంకె హయాంలో శత విధాల ప్రయత్నించి విఫలమైంది. తర్వాత ఉన్న కర్నాటక పోయింది. ఇప్పుడు ఆశలు పెంచుకున్న తెలంగాణలో పప్పులుడికేట్లు లేదు. అయినా ఏదో ఒక రూపంలో రానున్న సాధారణ ఎన్నికల్లో దక్షిణాది నుంచి కొన్ని పార్లమెంటు స్థానాలైనా దక్కించుకోవాలనే ఆ పార్టీ వివిధ రకాలైన వ్యూహాలు ఎత్తుగడలు వేస్తోంది. అందులో భాగంగానే తిరిగి గోదావరి కావేరి అనుసంధానం చేపట్టేందుకు సిద్ధమౌతోంది. ఈ సందర్భంగా న్యాయపరమైన సహజ సూత్రాలకు కేంద్ర ప్రభుత్వం తిలోదకాలిస్తోంది. ఏ నదీ లోయ నుండైనా మరొక నదీలోయకు నదీజలాలను తరలించాలంటే ముందుగా ఆ నదీ లోయ ప్రాంత ప్రజల అవసరాలు పూర్తిగా తీరి మిగులు జలాలు వుంటేనే తరలించాలి. దీనికి తోడు ఆ నదీ లోయలోని భాగస్వామ్య రాష్ట్రాల మధ్య వాటాలు నిర్ధారణ కావాలి. ఆయా భాగస్వామ్య రాష్ట్రాల్లో తమ మెట్ట ప్రాంతాల అవసరాలు అంతర్గత నదుల అనుసంధానంతో పూర్తిగా తీరిన తర్వాత మిగులు జలాలు వుంటే ఇతర నదీ లోయ ప్రాంతాలకు తరలించాలి. ఇవేవీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పట్టడం లేదు. నయానా భయానా ఏదో ఒక రూపంలో రాష్ట్రాల అధికారాల్లో చొరబడేందుకు సిద్ధమౌతోంది. ఈ దిశగా జాతీయ జల అభివృద్ధి సంస్థ స్థాయి సంఘంతో పాటు నదుల అనుసంధాన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు శుక్రవారం హైదరాబాద్?లో నిర్వహించుతోంది.గోదావరి నదిలో మిగులు జలాలు లేవని కేంద్ర జలవనరుల శాఖకు చెందిన కేంద్ర జల సంఘం చెబుతుండగా ఏదో ఒక భాగస్వామ్య రాష్ట్రానికి స్పాట్ పెట్టేందుకు సిద్ధమౌతోంది. ఈ దుష్ప్రయత్నంలో ఛత్తీస్‌గఢ్‌ను బలిపశువు చేసేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఛత్తీస్‌గఢ్‌ను ఉపయోగించుకొని 141 టీయంసీలను తరలించుతామని అధికారయుతంగా పైకి చెబుతున్నారు. అంతిమంగా గోదావరిలో మిగులు జలాలపై హక్కు వున్న ఆంధ్రప్రదేశ్‌కు నష్టం కలుగజేసేందుకు పథక రచన జరుగుతోంది. తొలుత ఇంద్రావతి సబ్ బేసిన్‌లోని ఛత్తీస్‌గఢ్ నీటికి ఎసరు పెడుతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ వాటా నీళ్లు ఇవ్వబోమని ఖరాఖండిగా చెబుతోంది. మరి గోదావరి కావేరి అనుసంధానానికి నికర జలాలను ఎక్కడ నుంచి తెస్తారు? గోదావరి కావేరి అనుసంధాన పథకానికి చాలా పూర్వరంగముంది. 1989లో జాతీయ జల అభివృద్ధి సంస్థ తొమ్మిది అనుసంధానాలను ప్రకటించింది. 1901%--%02 నుంచి 1981%--%02 మధ్య 75శాతం నీటి లభ్యత కింద శ్రీరామసాగర్ నుండి ఇచ్చంపల్లి వరకు 2337.59 టీయంసీల నీళ్లు వున్నట్లు అంచనా వేసింది. ఇచ్చంపల్లి వద్ద 717.64 టీయంసీలు మిగులు వున్నట్లు తేల్చి తొమ్మిది అనుసంధానాలను ప్రతిపాదించింది. అందులో మొదటి మహానది (మణిభద్ర) %--% గోదావరి (ధవళేశ్వరం) ఆఖరు లింకు కావేరి వైగయ్ గుండర్. అయితే అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిషా అంగీకరించనందున ఈ పథకం అటకెక్కింది. తదనంతరం తిరిగి జరిగిన మరొక సర్వేలో 231 టీయంసీల నీళ్లు తగ్గిపోయి ఇచ్చంపల్లి నుండి కిందకు 140 టీయంసీలు విడుదల చేస్తేనే రెండు రాష్ట్రాల అవసరాలు తీరుతాయని తేలింది. ఇవన్నీ కూడా అధికారయుతమైన గణాంకాలే. అందుకే కేంద్ర జల సంఘం గోదావరిలో మిగులు జలాలు లేవని చెప్పింది. ఈలోపు ఒడిషా నిక్కచ్చిగా మహానది నుండి నీళ్లు ఇచ్చేది లేదని తేల్చింది. ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను ఒప్పించడం పక్కన పెట్టి గోదావరి కావేరి అనుసంధానానికైనా పట్టువదలని విక్రమార్కుడిలాగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తొలి రోజుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగా మహానది గోదావరి అనుసంధానం చేసిన తర్వాతనే గోదావరి కావేరి అనుసంధానానికి అంగీకరించుతామని అడ్డం తిరిగారు. ఈ లింక్ అమలు జరిగితే మహానది నుండి దాదాపు రెండు వందల టీయంసీల నీళ్లు గోదావరిలో ధవళేశ్వరం వద్దకు చేరుతాయి. అయితే ఇన్ని నీళ్లు ధవళేశ్వరం వద్ద చేరితే ఉపయోగం లేదని ఏపీ జలవనరుల శాఖ పెదవి విరిచింది. కేసీఆర్ అడ్డం తిరగడంతో అప్పట్లో దీనికి బ్రేకులు పడ్డాయి. ఆ మధ్య తెలంగాణ ఒక మెట్టు దిగినట్లు వార్తలు వున్నాయి. తమ వాటా (967 టీయంసీలు) నీళ్లు పోగా మిగులు వుంటే తరలించవచ్చని దానితో పాటు గోదావరిపై తాము సమర్పించిన పథకాలకు చెందిన డీపీఆర్?లు ఆమోదించాలనే షరతు పెట్టినట్లు ఇందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిరె శ్రీరాం తలూపినట్లు కూడా గతంలోనే వార్తలు వచ్చాయి.గోదావరిలో ఎవరి వాటా ఎంతో తేలకుండా తెలంగాణ పథకాల డీపీఆర్‌లు ఆమోదించితే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నష్టం చెప్పపనిలేదు. ఆంధ్రప్రదేశ్ తొలి నుండి కూడా గోదావరి కావేరి అనుసంధానం గురించి స్థిరమైన విధానాలపై నిలబడటం లేదు. తెలంగాణ ఏపీ రాష్ట్రాల మధ్య వాటాలు తేలలేదని మిగులు జలాలు వుంటే తరలించవచ్చని చెబుతూ పనిలో పనిగా పోలవరం నుండి కావేరి అనుసంధాన ప్రతిపాదన కూడా చేసింది. కేంద్ర జల సంఘం నిబంధనల మేరకు పోలవరం వద్ద నికర జలాలు లేవు కాబట్టి ఈ ప్రతిపాదన పక్కకు నెట్టబడింది. ప్రస్తుతం భాగస్వామ్య రాష్ట్రాలను ఒప్పించి ఏదో ఒక రకంగా నికర జలాలు చూపెట్టి గోదావరి కావేరి అనుసంధానం గట్టెక్కించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధపడిందని చెబుతున్నారు. ఈ మతలబులో భిన్న కోణాలు వున్నాయి. తెలంగాణకు చెందిన వెదిరె శ్రీరాం కేంద్ర జల వనరుల శాఖ సలహాదారుగానూ నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్‌గా వున్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాలకు బుందేల్‌ఖండ్ ప్యాకేజీ అమలు చేస్తామని కాంగ్రెస్ బీజేపీ రెండు పార్టీలూ హామీ ఇచ్చిన అంశం చాలా మందికి గుర్తు వుంటుంది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యాపించి వున్న ఈ ప్రాంతం అభివృద్ధికి రూ.44605 కోట్ల వ్యయంతో కెన్ బెత్వా నదుల అనుసంధానం వెదిరె శ్రీరాం ఒప్పించి అమలు చేస్తున్నారు. గోదావరి కావేరి అనుసంధానం కూడా ఆయన భుజస్కంధాలపై పెట్టారు. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కొత్త ట్రిబ్యునల్ ప్రతిపాదనకు మౌనం పాటించి పీకల మీదకు తెచ్చినట్లు ఈ అంశంలో కూడా ముఖ్యమంత్రి మౌనం పాటించితే గోదావరి జలాలకు ఎసరు పెట్టినట్లవుతుంది. ఇదే జరిగితే చంద్రబాబునాయుడు హయాంలో ప్రతిపాదించిన గోదావరి పెన్నా అనుసంధానం ద్వారా లభ్యమయ్యే గోదావరి మిగులు జలాలు 320 టీయంసీల స్థానంలో 80 టీయంసీలతో ఆంధ్రప్రదేశ్ సరిపెట్టుకోవలసి వుంటుంది. ఈ ప్రతిపాదన తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఎన్నికల సమయంలో తిరిగి ముందుకు తేవడం గమనార్హం. ఇవన్నీ అటుంచి గోదావరిలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ఎవరి వాటాలు ఎంతో తేలలేదు. కృష్ణా నదికి చెంది బచావత్ ట్రిబ్యునల్ తన తీర్పులో ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు చేసింది.

# ఎన్నికల పట్ల ప్రజల ఉదాసీనత పనికిరాదు

ప్రజలు అందించిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వారి పక్షాన గొంతెత్తాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉంది. పౌర సమాజం అంటే ప్రజలే. స్వాతంత్ర్యం ముందు నుంచీ పౌర సమాజం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ప్రజలందరూ మెరుగైన పౌర సమాజం ధ్యేయంగా ప్రగతిశీల వైపు మళ్లేలా చేయడం ప్రధాన లక్ష్యంగా పౌర సమాజం పని చేయాలి. రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన మానవ హక్కులు, పని హక్కు, జీవించే హక్కు వంటి వాటి విషయంలో ప్రభుత్వాలు ఉల్లంఘనలకు పాల్పడకుండా చూసే వ్యవస్థ పౌర సమాజం. బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాలు వెన్నుదన్నుగా నిలవడం, దగాపడిన ప్రజలకు అండగా ఉండటంబీ వీరి హక్కులను కాపాడడం కూడా పౌర సమాజం లక్ష్యంగా ఉంటుంది. ప్రగతిశీల సమాజం కోసం ప్రజా సంఘాలు, భావ సారూప్యత కలిగిన పౌర సంఘాలు భుజం భుజం కలిపి నడవాలి. పౌర సమాజంలో అన్ని వర్గాల ప్రజలు చెరోవైపు నిలుస్తున్నారు. అధికారంలోని వారు హక్కులను కాలరాయడం, పత్రికా స్వేచ్ఛపై దాడి చేసి భావ స్వేచ్ఛను బజారుకీడిస్తున్నాయి. ప్రభుత్వం దాడి కన్నా ప్రమాదకరమైన ధోరణి పెట్టుబడిదారీ వ్యవస్థ కు పొంచి ఉన్నది, అదే పౌరసమాజాన్ని శాసిస్తోంది. మెజారిటీ ప్రజల భావాలను, మైనారిటీ గా ఉన్న పెట్టు బడిదారులు శాసించే స్థాయికి చేరింది. దేశంలో ఎదుగుతున్న పౌర సమాజాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలూ, వ్యూహాలూ శరవేగంగా అమలులోకి వస్తున్నాయన్న గుర్తింపు నేటి అవసరం. ప్రజా బాహుళ్యానికి చెందిన సర్వ విభాగాలను ఈ స్పృహ ఆచరించవలసిన సమయమిది. అసలు పౌర సమాజం నిరంతరం జాగరూకం అయి ఉండవలసిన అవసరం. ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని ఇవ్వకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం గానే ఉద్యమకారులపై కేసులు బనాయించి ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రభుత్వం చెబుతున్నదే అభివృద్ధి అని, కాదని ధిక్కరిస్తే ఆగ్రహానికి గురి కావాల్సిందేనని తీరుగా పాలకులున్నారు. ప్రజల పక్షాన నిలబడి, పాలకులు స్వీయ లబ్దికోసం చేసే పనులను ప్రజలు సమూహంగా ప్రశ్నించాలి. దేశం లో సమస్యలు పెరిగాయి, ప్రజలను తట్టి లేపాల్సిన సమయం వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, వైరుధ్యాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, దేశ సమగ్రత, మహిళా సాధికారత, పర్యావరణం అన్నీ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ ల ప్రయోజనాలకు కు దేశాన్ని తాకట్టు పెట్టారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగం లేక నిరుద్యోగులు,సంపాదన లేక చిరు వ్యాపారస్తులు, గిట్టుబాటుకాని



వ్యవసాయంతో రైతులు, ఎదుగు బొదుగూ లేని కార్మికులు, నీచమైన విద్య వ్యవస్థతో విద్యార్థులు, భరోసా లేని అసంఘటిత రంగ వృత్తిదారులు, దుర్మార్గ కరమైన విధానాలతో నిండా మునిగిన చేనేతలు ఇలా అన్ని రంగాలలో దారిద్ర్యం తాండవిస్తుంది. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ప్రాంప్ట రిపేయమేంట్ ఇన్సెంటివ్, పంట నష్టం ఇవ్వరు కానీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు రైటాఫ్ చేస్తారు. నోట్ల రద్దుతో ప్రజలను బజారుకీడ్చిన ఘనత మనది. జీఎస్టీ తో అన్ని రంగాల ప్రజలను క్షోభకు గురిచేసారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమిషన్ అన్నీ చెప్పుచేతల్లో పెట్టుకుని ఎమోషనల్ బ్లాక్మయిలింగ్ కు పాల్పడుతున్నారు. ఎన్నికలు ఈవెంట్ మేనేజ్మెంట్ తో, స్ట్రాటజిస్ట్ లతో, పోల్ మేనేజ్మెంట్, ఎలెక్షన్ ఇంజినీరింగ్, సోషియల్ ఇంజినీరింగ్ తో పాటు డబ్బు మద్యం విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఎవరికి ఎంత ఇచ్చారని ప్రజలతో చెప్పిస్తున్నారు. ప్రజాస్వామ్యం పరిహసించే విధంగా వీటిని పదే పదే ప్రసారం చేస్తూ ప్రజలు రాజకీయాలంటే ఈసడించుకునే విధంగా తయారవుతున్నారు. మరోవైపు పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదు. నమోదు చేసుకున్న వారు కేవలం నలభై లేదా యాభై శాతం మండలి ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఒకప్పుడు కేవలం సంపన్న వర్గాలు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేసేవారు, ఇప్పుడు అన్ని వర్గాలు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేసి తమ కులనస్తుడిని బరిలో దింపాలని చూస్తున్నారు. ప్రభుత్వాలు పత్రికలు, మీడియా తమ చెప్పుచేతల్లో ఉండాలి అని కోరుకుంటాయి. వాటి లక్ష్యాలు వేరు. ప్రజలు దీన్ని గుర్తించాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో పౌరసమాజం-పత్రికలు కలిసి పని చేయాలి. గాలి జనార్దన్‌రెడ్డి, విజయమాల్యా, లలిత్‌మోడీ, నీరవ్ మోడీ వంటి వ్యక్తులు ప్రభుత్వ విధానాల వల్లే పుట్టుకొచ్చారు. కులవివక్ష, మతోన్మాదం, విలువల విధ్వంసం, దళితులపై హింస జరుగుతున్నది. వీటిని వెలికి తీసి ప్రజాక్షేత్రంలో నిలబెట్టాల్సిన బాధ్యత పౌరసమాజంపై ఉన్నది. సోషల్ మీడియాలో ప్రజల పాత్ర పెరగాలి. అపద్దాలు, అభూత కల్పనలు, అవాస్తవాలు, అస్లీలత, అహింస కల్పిత వార్తల ద్వారా సమాజంలో చీలికలు తెస్తారు. ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పని చేయాలంటే దేశంలో స్థిరమైన పౌర సమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పని చేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌర సమాజ వ్యవస్థ (సివిల్ సొసైటీ) కార్యకలాపాలు, అటు ప్రభుత్వానికీ, ఇటు దేశ పౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌర హక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీ పడింది. అయితే వాక్, సభా స్వాతంత్ర్యానికి భంగం కలిగించే రీతిలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు నోటి నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి. ఈ ధోరణిని నాయకులు ఆచరణలో ప్రదర్శిస్తున్నారు. ఈ ధోరణులకు ముగుతాడు వేయాల్సిన బాధ్యత పౌర సమాజ వ్యవస్థదే. అధికార, అనధికార, పాలక, ప్రతిపక్షాల నుంచి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైనవారు పారదర్శకంగా, జవాబుదారీతనంతో నడుచుకునే విధంగా చేయడంలో కూడా పౌర సమాజ వ్యవస్థదే కీలకపాత్ర. పౌర సమాజ సంఘాలు, పత్రికలు, మేధావులు అభ్యుదయాన్ని కాంక్షించాలి. కానీ, నేటి పరిస్థితి, పాలకవర్గాల ధోరణులు దీన్ని మరో కోణంలో వాడుకుంటున్నాయి. ప్రజలను కులం, మతం, ప్రాంతం రొంపిలోకి దింపి పబ్బం గడుపు కుంటున్నారు. ఇది ప్రమాదకర ధోరణి. ప్రజలలో చైతన్యం తీసుకు రాకుండా సివిల్ సొసైటీ నేడు వివిధ స్థాయిల్లో అదిరింపులు, బెదిరింపులు ఎదుర్కొంటోంది. దేశం నలుమూలల్లో ప్రభుత్వ స్థాయిలో రహస్యంగా డజన్లకొద్దీ సామాజిక కార్యకర్తలను, మానవ హక్కుల పరిరక్షణా సంస్థల నాయకుల్ని, సివిల్ సొసైటీ కార్యకర్తల్నీ (డాక్టర్ పన్సారే, ప్రొఫెసర్ కల్బుర్గీ, దభోల్కర్, గౌరీ లంకేశ్, స్టాన్ స్వామి) హతమార్చిన హంతకుల ఆచూకీ తెలియకుండా పాలక వర్గాలు జాగ్రత్తపడ్డాయి. ఇంతకు ముందెన్నడూ లేనంత స్థాయిలో పాలక శక్తులు పౌర జీవనంలో ప్రతి కోణంలోనూ-ప్రజల ఆహార అలవాట్లు, మత విశ్వాసాలలో, వస్త్రధారణలో జోక్యం చేసుకునే విధానానికి తెరలేపి, సెక్యులర్ వ్యవస్థ మౌలిక ప్రయోజనాలనే దెబ్బతీస్తున్నాయని గ్రహించాలి. ఈ విషయంలో స్వామి వివేకానంద, పండిత మదన్ మోహన్ మాలవీయ సమతుల్యమైన ధోరణి ప్రస్తుత పాలనా విధానాలకు విరుద్ధంగా ఉందని చెప్పాలి. పౌర ప్రజా సంఘాల మధ్య కలిసి పోదాం కలుపుకు పోదాం అన్న ధోరణి ఉండాలి. భావ స్వరూప్యత కలిగిన వ్యక్తులు, సంఘాలు, సంస్థలు పార్టీలు ఏకతాటిపైకి రావాలి.




డా.జి.వి. వెన్నెల

# బిజెపిని ముంచనున్న ధరలస్థిరీకరణ ద్రవ్యోల్బణం

బీజేపీకి వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు అగ్ని పరీక్షగా నిలవనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఓవైపు ఐక్యంగా ముందుకు వెళ్లేందుకు విపక్ష పార్టీలు ప్రయత్నాలు చేస్తుంటే. మరోవైపు బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతోధరల పెంపుదలతో పాటు ఇంధన ధరల పెంపు, ద్రవ్యోల్బణంతో నిత్యావసరాల ధరల పెరుగుదల, దేశంలో పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, తదితర అంశాలపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం ఈసారి కమలం పార్టీకి బుద్ధి చెప్పే అవకాశం కనిపిస్తున్నదని పేర్కొంటున్నారు. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ గత కొద్ది సంవత్సరాలుగా ధరల స్థిరీకరణ అనేది లేక పేద మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. టమోటా, ఉల్లి, బంగాళా దుంప ఒక వారం వంద రూపాయలు మరో వారం రవాణా ఖర్చులకు రాక రాత్రికి రాత్రే రోడ్డు వెంబడి సరుకు వదిలేసి వెళ్లిన దుస్థితి దేశవ్యాప్తంగా కనిపిస్తున్నది. కష్ట సమయాల్లో బఫర్ స్టాక్ ఎంత ఉందని ప్రభుత్వం దగ్గర లెక్కలు లేవు. సప్లై చైన్ మేనేజ్మెంట్ సరిగా లేక ఒక చోట రెండు వందల ఉంటే అదే సరుకు యాభై లోపల ఇంకొక చోట ఉంటుంది. ధరల నియంత్రణలు అనేది మార్కెట్‌లో వస్తువులు మరియు సేవలకు వసూలు చేయగల ధరలపై ప్రభుత్వాలు విధించిన మరియు అమలు చేసే పరిమితులు. అటువంటి నియంత్రణలను అమలు చేయడం వెనుక ఉద్దేశ్యం కొరత సమయంలో కూడా వస్తువుల స్థోమతను కొనసాగించాలనే కోరిక నుండి ఉత్పన్నమవుతుంది, మరియు ద్రవ్యోల్బణం నెమ్మదిస్తుంది లేదా ప్రత్యామ్నాయంగా, నిర్దిష్ట వస్తువులను అందించేవారికి కనీస ఆదాయాన్ని నిర్ధారించడం లేదా జీవన వేతనం సాధించడానికి ప్రయత్నించడం . ధర నియంత్రణలో రెండు ప్రాథమిక రూపాలు ఉన్నాయి: ధర సీలింగ్ , గరిష్టంగా వసూలు చేయగల ధరబీ మరియు ధర అంతస్తు , ఛార్జ్ చేయగల కనీస ధర. ధరల పరిమితికి ఒక ప్రసిద్ధ ఉదాహరణ అద్దె నియంత్రణ , ఇది అద్దెకు వసూలు చేయడానికి భూస్వామి ప్రభుత్వం అనుమతించిన పెరుగుదలను పరిమితం చేస్తుంది. విస్తృతంగా ఉపయోగించే ధర అంతస్తు కనీస వేతనం (వేతనాలు శ్రమ ధర). చారిత్రాత్మకంగా, వేతన నియంత్రణలు మరియు ఇతర నియంత్రణ అంశాలను కూడా ఉపయోగించే పెద్ద ఆదాయ విధాన ప్యాకేజీలో భాగంగా ధర నియంత్రణలు తరచుగా విధించబడతాయి .ధరల నియంత్రణలను ప్రభుత్వాలు మామూలుగా ఉపయోగిస్తున్నప్పటికీ, పాశ్చాత్య ఆర్థికవేత్తలు సాధారణంగా వినియోగదారుల ధరల నియంత్రణలు మార్కెట్ ఆర్థిక వ్యవస్థల్లో తాము అనుకున్నది సాధించలేవని అంగీకరిస్తారు మరియు చాలా మంది ఆర్థికవేత్తలు బదులుగా అలాంటి నియంత్రణలను నివారించాలని సిఫార్సు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, 1990లలో ప్రారంభమైన విశ్వసనీయత విప్లవం నుండి , కనీస వేతనాలు తరచుగా ఆర్థికవేత్తలలో బలమైన మద్దతును పొందాయి. మోడీ ప్రవేశ పెట్టిన సంస్కరణలు రైతులకు పనికిరాలేదు. ప్రయోజనం లేని పథకాలు, రైతు సంక్షేమం పట్టని ప్రభుత్వాలు, రైతులను తొక్కించి చంపడం ప్రజలు మర్చిపోరు. మోదీ ప్రభుత్వానికి ఇచ్చిన సమయం చాలని ప్రజలు భావిస్తున్నారని విశ్లేషకులు అంటు న్నారు. ఉత్తరప్రదేశ్‌లో రైతులను వాహనంతో తొక్కించి చంపిన ఘటనను ప్రజలు మర్చిపోలేదని, బ్రిజ్‌భూషణ్ వ్యవహారం, మణిపూర్‌లో హింసాకాండ అంశాల్లో కేంద్ర నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహంగా ఉన్నారని విశ్లేషించారు. ధరల నియంత్రణ చర్యలకు ప్రభుత్వంలో భాగం అనుకూలంగా లేదని ఆర్థిక సలహా మండలి సభ్యులు షమిక రవి తెలిపారు. ఆహార పదార్థాల ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటున్న తరుణంలో రవి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రభుత్వంలో కొంత భాగం ధరల నియంత్రణ చర్యలకు అనుకూలంగా లేదు, ఆగస్టు 25న మనీకంట్రోల్ పాలసీ తదుపరి సెషన్‌లో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యురాలు షమిక రవి అన్నారు. అలాంటి చర్యలు ఎక్కువ కాలం ఉండవని ఆమె అన్నారు . టర్మ్ సొల్యూషన్స్ , ఎక్కువ కాలం పాటు ఉండకపోవచ్చు. ఏజన్సీల ద్వారా నిర్దిష్ట టమోటా స్టాక్‌లకు రిటైల్ ధరలను తగ్గించడం, నిర్దిష్ట వర్గం బియ్యం ఎగుమతిపై నిషేధాన్ని అమలు చేయడం వంటి ఆహార ధరలపై మూత ఉంచడానికి కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడానికి బహిరంగ మార్కెట్ విక్రయ పథకం కింద గోధుమలను విక్రయిస్తున్నట్లు.కూరగాయల ధరల పెరుగుదల మరియు పప్పులు, తృణధాన్యాలు వంటి కీలకమైన వస్తువుల ధరల స్థిరమైన ఒత్తిడి కారణంగా జూలైలో భారతదేశం ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం 15 నెలల గరిష్ట స్థాయి 7.44 శాతానికి చేరుకుంది. ఆగస్టులో కూడా ద్రవ్యోల్బణం 7 శాతం కంటే ఎక్కువగా ఉంది ,

రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వినియోగదారులను రక్షించడానికి తరచుగా తీసుకుంటున్న చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం రైతుల ఆదాయం చాలా సంక్లిష్టంగా మారింది. అటువంటి షాక్‌ల నుండి నిర్దిష్ట సమాజాన్ని రక్షించడానికి ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించింది, వ్యతిరేకత కారణంగా తరువాత ఉపసంహరించబడింది . జిడిపి వృద్ధి పరంగా దేశం అద్భుతమైన పనితీరు కలిగి ఉంది , దేశం గతంలో దాదాపు 6-7 శాతం వృద్ధి స్థాయిని సాధించినప్పటికీ, గ్లోబల్ మందగమనం మధ్య కూడా ఇదే విధమైన వృద్ధి రేట్లు ఆశావాదానికి హామీ ఇస్తున్నాయి.భారతదేశం జిడిపి వృద్ధికి సంబంధించిన అనేక గ్లోబల్ ఏజెన్సీలు తమ అంచనాలను పైకి సవరించడంలో ఆశ్చర్యం లేదు . ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ జనవరి-మార్చిలో వృద్ధి సంఖ్య కారణంగా 2023-24 కోసం భారతదేశానికి జిడిపి వృద్ధి అంచనాను 5.9 శాతం నుంచి 6.1 శాతానికి పెంచింది.జనవరి-మార్చి భారత ఆర్థిక వ్యవస్థ 6.1 శాతం వృద్ధి చెందింది మే 31న అధికారిక డేటా చూపించింది - ఇది 5.1 శాతం అంచనాలను మించిపోయింది. ఫలితంగా, 2022-23 సంవత్సరానికి పూర్తి-సంవత్సరం జిడిపి వృద్ధి ఇప్పుడు 7.2 శాతంగా అంచనా వేయబడింది, ఇది గణాంక మంత్రిత్వ శాఖ మునుపటి అంచనా 7 శాతం కంటే 20 బేసిస్ పాయింట్లు ఎక్కువ.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు మందగమనం లో ఉన్న సమయంలో కూడా జీడీపీ 6.5 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేయబడిన వేగాన్ని కొనసాగించాలని భారత ప్రభుత్వం భావిస్తోంది.

## సంచార జాతుల అభివృద్ధి చైర్మన్ పెంద్ర వీరన్నతోనే సాధ్యం



చీరాల, నవంబర్ 01, ప్రజాపాలన : సంచార జాతుల అభివృద్ధి, వారి అభ్యున్నతి, సంచార జాతుల ఆశాజ్యోతి, సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఏపీ ఎంబీసీ కార్పొ రేషన్ చైర్మన్ పెంద్ర వీరన్నతోనే సాధ్యమని, సంచార జాతుల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు స్పష్టం చేశారు. సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, వై యస్సార్సీపి వికలాంగుల విభాగం బాపట్ల జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య ఇంట జరిగిన శుభకార్యానికి హాజరైన పెంద్ర వీరన్నకు, సంచార జాతుల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు ఆధ్వర్యంలో, బాపట్ల జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. బాపట్ల ఆర్ట్స్ కాలేజీ వెనుక ఇందిరానగర్ లోని, చల్లా రామయ్య స్వగృహంలో జరిగిన, రామయ్య కుమార్తె కారుణ్య పుష్పాలంకరణ వేడుకలలో పెంద్ర వీరన్న పాల్గొని, చిన్నారి కారుణ్యను ఆశీర్వ దించారు. బాపట్ల జిల్లాలో సంచార జాతుల సంఘ కార్యక్రమాల నిర్వహణ చాలా బాగున్నాయంటూ, జిల్లా అధ్యక్షులు దుర్గారావును అభినం దించారు. కార్యక్రమంలో ఏపీ ఎం.బి.సి. కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్నతో పాటు, వైఎస్సార్ సిపి వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు బందుల కిరణ్ రాజు, సంచార జాతుల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు, వైసిపి సచివాలయ కన్వీనర్ కత్తుల వెంకట దుర్గారావు, సంఘ ప్ర ముఖులు కత్తుల లక్ష్మయ్య, పసుపులేటి చిన్న వెంకయ్య, పసుపులేటి చెంచయ్య, కె.ముసలయ్య, పి.వెంకట్రావు, పి.వీరాస్వామి, కె.కోటేశ్వరరా వు, కె.ఏడుకొండలు, కె. శ్రీను, పి.సత్యనారాయణ, పి.లక్ష్మి, జంగాలపల్లి వెంకయ్య, పి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిరహిత సమాజ స్థాపనయే లక్ష్యం



చీరాల, నవంబర్ 01, ప్రజాపాలన : అవినీతి రహిత సమాజ స్థాపనయే లక్ష్యంగా, అవినీతి, అక్రమాలను వెలికితీయటమే ధ్యేయంగా కృషి చేస్తానని, సమాచార హక్కు ప్రచార సంస్థ ఆర్.టి.ఐ రక్షక్ చీరాల నియోజకవర్గ నూతన ఇంచార్జిగా నియమితులైన తులసి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. తనపై ఎంతో నమ్మకంతో, ఆర్టిఐ రక్షక్ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి గా నియమించినందుకు, ఆర్.టి.ఐ రక్షక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవనగంటి సతీష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా, ప్రభుత్వ ప్రవేట్ శాఖల అవినీతి, అక్ర మాలను నిర్భయంగా వెలికి తీసి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా కృషి చేసి, సమాచార హక్కుచట్టం యొ క్క గౌరవాన్ని, మరింత పెంచేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆర్.టి.ఐ.రక్షక్ రాష్ట్ర అధ్యక్షులు సతీష్‌కుమార్ నమ్మకాన్ని నిలబెట్టే లా, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, నీతి, నిజాయితీగా, నిర్భయంగా, సమాచార హక్కు చట్టం ద్వారా, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్



పెడన నవంబర్ 01 ప్రజాపాలన :పెడన నియోజవర్గం బంటుమిల్లి మండలం కొర్లపాడు పంచాయతీ పరిధిలోని నారాయణపురం గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పెడన నియోజవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ముందుగా కాగిత కృష్ణప్రసాద్ గారు రాష్ట్ర అవతరణ దినోత్సవ%శీ% సందర్భంగా ఈ రాష్ట్ర ప్రజలకు, పెడన నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియపరచినారు.ఈ కార్యక్రమంలోకాగిత కృష్ణ ప్రసాద్ ప్రతి ఇంటింటికి వెళ్లి మీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదంతో బాండ్లను పూర్తి చేసి నారా చంద్రబాబునాయుడు రేపు అధికారంలోకి రాగానే మీ బాండ్ రూపంలో ఉన్నటువంటి హామీలను తప్పక నెరవేరుస్తారని కాగిత కృష్ణ ప్రసాద్ చెప్పడం జరిగింది.తదనంతరం నారా చంద్రబాబు నాయుడు జైల్ నుండి రిలీజు అయిన సంధర్భంగాకాగిత కృష్ణ ప్రసాద్ గారి అద్వర్యం లో భారి గా మహిళలు హాజరై చంద్ర బాబు నాయుడు కి పాలాభిషేకం చేసినారు.యువత బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండల , మండల పార్టీ ప్రెసిడెంట్ కూనపరెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి బోర్ర కాశి ,గ్రామ సర్పంచులు అట్లూరి రమేష్ ,రేవు గోపాలకృష్ణ ,రేవు శ్రీనివాసరావు ,తాత రాజా, కూనసాని చిన్న, క్లస్టర్ సూరిబాబు, టిడిపి నాయకులు కాగిత బాలాజీ ,సింగంశెట్టి శ్రీను ,పెద్ద సింగ్ నాగేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జి బడుగు వెంకటేశ్వరరావు, బూతు కన్వీనర్, వెంకటేశ్వరరావు, ఐ టి డి పి నాయకులు కట్ట జై స్వామి ,తెనాలి సుధాకర్, తదితరు టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బాబుతోనే రాష్ట్రం బాగు



పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి, ప్రజల్ని ప్రపంచంలోనే అగ్రగాములుగా నిలపాలనే తపన కలిగిన చంద్రబాబును గెలిపించుకున్నపుడే రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని నరసరావుపేట ఐ-టీడీపీ శ్రేణులు పేర్కొన్నారు.నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో ఐటీడీపీ శ్రేణులు 'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపద సృష్టించడం తెలిసిన వారికి మాత్రమే సంపద పంచే అర్హత ఉంటుందని జగన్ రెడ్డికి సలహాలిచ్చిన ప్రశాంత్ కిశోర్ చెప్పాక అయినా జగన్ రెడ్డి సిగ్గుపడాలన్నారు.పేదలు ప్రశాంతంగా బ్రతకాలన్నా, యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలన్నా,రైతులు సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు లాంటి విజనరీ నాయకుడు అధికారంలోకి రావాలన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి,తల్లికి వందనం ఏడాదికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు,అన్నదాత పథకంతో రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం,యువగళంతో యువతకు 3000 నిరుద్యోగ భృతి,బీసీలకు రక్షణ చట్టం,ఇంటింటికి కుళాయి అమలవుతాయని పేర్కొన్నారు.పేదల ఆదాయం రెట్టింపు చేసి సంపన్నుల్ని చేయాలనే కల సాకారం దిశగా రాష్ట్రం అడుగులు వేస్తుందని,పూటకో అత్యాచారం,రోజుకో హత్యతో జగన్ రెడ్డి మహిళా లోకాన్ని అణచివేస్తుంటే.. చంద్రబాబు మహాశక్తితో మహిళల్ని గౌరవించారన్నారు.రాష్ట్రానికి ఎలాంటి నాయకుడు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ నాయకులు,ఇక్కుర్తి గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ రాజకీయ నేతలకు స్ఫూర్తి ప్రదాత ఎమ్మెల్యే బలరామ్



చీరాల, నవంబర్ 01, ప్రజాపాలన : యువ రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాత, చీరాలను అన్ని రంగాలలో, అభివృద్ధిపథంలో నడుపుతూ, అభివృద్ధికి చిరునామాగా నిలిచిన ఘనత, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కే దక్కుతుందని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. ఎమ్మెల్యే కరణంబలరామ్ జన్మదిన సందర్భంగా, చీరాల రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో, ఎమ్మెల్యే బలరామ్ ని కలిసి, డాక్టర్ తాడివలస దేవరాజు, బలరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రకాశం టైగర్ ,చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అని, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి బలరామ్ కృషి ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్యే బలరామ్ ని జీడిపప్పు మాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించి, బలరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే బలరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో, డాక్టర్ తాడివలస దేవరాజుతో పాటు డాక్టర్ నరేష్, మురళి కాసా, రాజశేఖర్ రెడ్డి, బూదాటి వెంక టేష్, బొబ్బ అంజిబాబు, నరేంద్ర, శ్రీకాంత్, ఏ.నరేంద్ర, ఖాజా, సుమన్, అనిల్, బాబీ, శ్రీ కామాక్షి కేర్ హాస్పటల్ సిబ్బంది, పేరాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ మద్యం డంప్ చేదించిన ఏసి.పి జనార్ధన్ నాయుడు సిఐ హనీష్



నందిగామ నవంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి నందిగా మ శివారు అనాసాగరం గ్రామ సమీపంలోను బెరేతు ల నాగమణి అనే మహిళ నిర్మానుష్య ప్రాంతంలో భూమిలో సొరంగంలో గుంత తీసి ఆగుంతలో తెలం గాణ మద్యం భారీగా డంప్ చేశారు ఈ విషయాన్ని ప సిగట్టిన పోలీసు బృందం ఏసిపి జనార్ధన్ నాయుడు సీఐ హనీష్ ఆధ్వర్యంలో గుర్తించి సంబంధిత మహిళ ద్వారా బయటికి తీశారు ఈ సందర్భంగా ఏసీపీ జనా ర్ధన్ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ మద్యం తీ సుకొచ్చి ఆంధ్రాలో అధిక ధరలకు అమ్ముతున్న వారి పై ఇప్పటికే 65 చోట్ల రైడ్స్ చేశామని తెలిపారు భారీ మొత్తంలో మద్యం స్వాధీనం చేసుకున్నామని తెలి పారు సిఐ హనీష్ ఆయన టీం అక్రమ మద్యం పై ఉ క్కు పాదం మోపుతున్నారని వారి సేవలు గుర్తించి రి వార్డులు అందజేశామని ఆయన అన్నారుతెలంగాణ మద్యం ఆంధ్రాలో అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఏసీపీ హెచ్చరించారు

## రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంలో పిలుపునిచ్చిన కలెక్టర్



మచిలీపట్నం నవంబర్ 01 ప్రజాపాలన :స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు బీజం వేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం సాధించే వరకు పట్టు విడువక ఆయన 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేయడం వల్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, తద్వారా తెలుగువారి పట్టుదల ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు.భాష ప్రాతిపదికన ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఆయన పోరాటం చేసి తెలుగు ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చారని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని రంగాల్లో మనం అభివృద్ధి సాధించామన్నారు. రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్దేశం సంపూర్ణంగా నెరవేరెలా రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు నిచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిపాలన, పారిశ్రామిక, తదితర అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించగలదని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో పాల్గొన్న పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలుగు ప్రజల మనోభావాలు ప్రతిబింబించి ప్రత్యేక రాష్ట్రం సాధించారని అన్నారు మహానుభావులు కలలుగన్న సుపరిపాలన గ్రామస్థాయిలోనే అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తూ, రాష్ట్ర ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేయడంలో విశేష కృషి చేస్తున్నారని అన్నారు.వివిధ పాఠశాలల విద్యార్థులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపన, సరస్వతీ స్తుతి ఆలపించారు.తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కలెక్టరేట్లో జాతీయ జెండా ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో అధికారులతో కలిసి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ వేడుకలలో డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీవో ఎం వాణి, జడ్పీ సీఈవో జ్యోతి బసు, డ్వామా పి డి జీవి సూర్యనారాయణ, డి ఆర్ డి ఎ పి డి పిఎస్ఆర్ ప్రసాద్, డిఎస్ఓ పార్వతి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ఉప విద్య శాఖాధికారి యు వి సుబ్బారావు, కలెక్టరేట్ ఏవో రాధిక, తాసిల్దారు శ్రీవిద్య, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



















# బిజెపి అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టాలి

## కృష్ణా జలాల కేటాయింపుల్లో అన్యాయం చేస్తే సహించబోం

## ఓపిఎస్ అమలు చేయాల్సిందే

## నూతన విద్యావిధానం మహిళలకు అరిష్టదాయకం

## బిజెపికి ధన్యవాదాలు తెలపడం శోచనీయం

## బద్వేల్ బహిరంగ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ : 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికల ఎన్నికల ముంగిట బిజెపి అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ పేర్కొన్నారు. బుధవారం బద్వేల్ పట్టణంలోని కూడలిలో లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ , అసమానతలు లేని రాష్ట అభివృద్ధి పేరుతో సిఐటియు మండల అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014,2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట నరేంద్ర మోడీ విదేశాల్లో పేరుకుపోయిన నల్లధనాన్ని వెలికితీసి ప్రజల ఖాతాల్లో రూ. 15 లక్షలు జమ చేస్తామన్నారని, ఎవరి ఖాతాలోనైనా రఊ15 లక్షలు కాదు, రూ15 వేలైనా పడ్డాయా అని ప్రశ్నించారు. ఇదేతరహాలో రాష్ర విభజన సమయంలో కేంద్రంలోనీ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి కలిసి రాష్ర విభజన చేసిన సమయంలో రాష్టానికి పదేళ్లపాటు ప్రత్యేకహెూదా, వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ ఉత్తరాంధ్రలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, రైల్వేజోన్, పోలవరం, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీలిచ్చారన్నారు. పదేళ్లు గడుస్తున్నా ఏఒక్కటీ అమలుకు నోచుకోలేదన్నారు. ఇందులో తిరుపతి మీటింగులో పదేళ్లపాటు ప్రత్యేకహెూదా ఇస్తామని మోడీ హామీనిచ్చాడని, అనంతరం 15 ఫైనాన్స్ కమిషన్ అంగికరించలేదని పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేశాడని, 15ఫైనాన్స్ ఛైర్మన్ ను నిలదీస్తే తాము చెప్పలేదని తేలిపోయిందని చెప్పారు. ఇటువంటి అబద్దాల కోరు ప్రధానిని ఎప్పుడూ చూడలేదన్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకహెూదా గురించి మోడీని అడిగిన పాపాన పోలేదన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి పట్ల ఏమైనా భ్రమలున్నాయా అని ప్రశ్నించారు. కడపలో స్టీల్ ప్లాంట్ను ఏర్పాటు చేస్తే వేలాది మందికి ఉద్యోగాలొస్తాయని, ఫలితంగా జిల్లాల నుంచి వలసలు ఉండవని తెలిపారు. బాబు హయాంలో బండరాయి వేశాడని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో బండరాయి వేశాడని, ఇటీవల జెఎస్ డబ్ల్యూ పేరుతో డ్రామాలాడుతున్నాడని ఎద్దేవా చేశారు. విభజన హామీల్లోని కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యంకాదని ప్రధాని మోదీ చెబుతున్నారన్నారు. అమరాతి నవనగరాల పేరుతో బాబు సాగించిన ప్రచారం తగదని చెప్పామని, వినక పోవడం వల్ల ఓడిపోయాడని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుడా అసమానతలు లేని రాష్ట్రాభివృద్దిని విస్మరించి బటన్ నొక్కుతున్నాడని, ఓడిపోవడం తథ్యమన్నారు. సంక్షేమం పేరుతో రృ. 10 లక్షల కోట్లు అప్పు చేశాడని, ఇందులో రూ. 2.5 లక్షల కోట్లు పంపణీ చేశాడని, మిగిలిన రూ. 7.5 లక్షల కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పాలని నిలదీశారు. అనంతపురం జిల్లా కల్లూరులో పేదల గుడిసెలను కూల్చడం దారుణమన్నారు. ఇన్ జెక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ బరితెగించడాన్ని గమనిస్తే, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు పోయే కాలం దాపురించిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు మోదీ, షాలతో కలిసే బాబును జైలుకు పంపించాడని, అయినప్పటికీ బాబు ధన్యవాదాలు తెలిపడం శోచనీయమన్నారు. కర్నాటక, తెలంగాణా ఎన్నికల సందర్భంగా ఎగువభద్ర, కృష్ణా జలాల పంపిణీపై కెసిఆర్తో కలిసి ట్రిబ్యునల్ వేయడం దివాలా కోరుతనమని తెలిపారు. కృష్ణా జలాల పంపిణీ విషయంలో అన్యాయం చేస్తే సహించబోమని చెప్పారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు భాస్కరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పరిశ్రమలు మూతపడున్నా ముఖ్యమంత్రికి పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో ని బిజెపి సర్కారు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అంగడి సరుకుగా మార్చుతోందని విమర్శించారు. ప్రధాని బీసి అయితే బీసీలకు ఏమి ఒరగబెట్టారో వెల్లడించాలన్నారు. తరువాత సిపిఎం రాష్ట కమిటీ నాయకులు రమాదేవి మాట్లాడుతూ భేటీ బచావో..భేటీ పడావో నినాదం ఇస్తూనే స్త్రీలకు నూతన విద్యా వీధానాన్ని అమలు చేస్తూ విద్యను దూరం చేస్తున్నారని విమర్శించారు. హత్యాలు , అత్యాచారాలు పెచ్చరిల్లుతున్న నేపధ్యంలో పాఠశాలల విలీనాలతో విద్యను దూరం చేయడం తగదన్నారు. భవన నిర్మాణ కార్మిక బోర్డుల నిధులను మాయం చేసి, కార్మికులకు అన్యాయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్, సిపిఎం రాష్ట కమిటీ సభ్యులు ఉమామహేశ్వర రావులకు అంగన్వడీలు మున్సిపాలిటీ యూనియన్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణయ్య, రాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, బద్వేల్ పట్టణ కార్యదర్శి వర్గ దర్శి సభ్యులు పి.చాంద్ బాషా, కె.నాగేంద్రబాబు. ఎన్ భైరవప్రసాద్, ఎస్ ఏ ఖాదర్ భాషా, టీ.వెంకటేష్ , ఆర్ ఓబయ్య, ఎన్, గురవయ్య, పెద్దఎత్తున ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీకి కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకి ఉచిత భీమా సదుపాయం: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలం నిబద్దత గల కార్యకర్తలే అని కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్, రాష్ట్ర వై యస్ ఆర్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి,రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు ఆయన ప్రత్తిపాడు శాసనసభ్యులు శ్రీ పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ గారిని ధర్మవరం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో కలిసి, ప్రత్తిపాడు నియోజకవర్గం నాలుగు మండలాలు మరియు ఒక నగర పంచాయితీ అయిన ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి,ఏలేశ్వరం మరియు ఏలేశ్వరం నగర పంచాయితీ జె సి యస్ మండల కన్వీనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జె సి యస్ సిస్టమ్ లో 100% కన్వీనర్లు, గృహసారధుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. జె సి యస్ సిస్టం ద్వారా పార్టీ కుటుంబసభ్యులకు ఉచిత ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలియజేసి,త్వరితగతిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ నెల 9 వ తారేఖు నుండి జరిగే ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు అవసరం అన్న కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా చూసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ బద్వేల్ పట్టణంలోని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బద్వేల్ లో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కేవీ సుబ్బారావు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు కాన్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు ఆంధ్రులకు ప్రాత భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడుఅని తెలిపారు1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. తర్వాత మళ్ళీ 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య భక్తక సంఘం అధ్యక్షుడు కమిటీ సభ్యులు మరియు ఆర్యవైశ్యులందరూ పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేశారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా



ప్రజాపాలన ప్రతినిధి బద్వేల్: బద్వేల్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో 33వ వార్డు బంకపాలెంలో కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా విచ్చేసి 198వ రోజు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా నిర్వహించారు అనంతరం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి అవి లబ్ధిదారులకు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు, పతి ఇంటికి అందించాలని సంకల్పంతో లబ్ధిదారులను నేరుగా కలుస్తున్నట్టు తెలిపారు ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు వారి అర్హతలను పరిశీలించి వెంటనే అమలు పరచాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు ఏమైనా సమస్యలు ఉంటే సచివాలయంలో తెలపాలని అవసరమైతే నా దృష్టికి తేవాలని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో సచివాల స్థాయి అధికారులు, వాలంటీర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం

### నరసరావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోనే స్థానిక శివుడు బొమ్మ సెంటర్ లోని ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పొట్టి శ్రీరాములు విగ్రహానికి నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ఆర్యవైశ్య సంఘం కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాడు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ , జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ , జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి , జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ , డి.ఆర్.ఒ , జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలిసి హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ వారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని సందర్శించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంపును ప్రారంభించారు అనంతరం బ్లడ్ క్యాంప్ నందు గౌరవ ఎంపీ కి బ్లడ్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన కృషిని, త్యాగాన్ని కొనియాడారు. తెలుగువారు అందరూ ఐకమత్యంగా ఉండి, తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పాలని. తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు ఆధ్యుడు స్వర్గీయ పొట్టి శ్రీరాములు అని అన్నారు. తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టిశ్రీరాములు 53 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరులయ్యారన్నారు. ఆయన ప్రాణ త్యాగం ఫలితంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైందన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ , జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ , జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి , జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ , డి.ఆర్.ఒ , జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు తెలుగువారందరూ ఋణపడి ఉండాలి: ఒమ్మి రఘురామ్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యులు, ఆంధ్రరాష్ట్ర అవతరణ కు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి తెలుగుభాష మాట్లాడేవారంతా ఋణపడి ఉండాలని ప్రముఖ విద్యా వేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట గ్రామ సచివాలయం 1 లో పంచాయితీ కార్యదర్శి గణేషుబాబు ఆధ్వర్యంలోను, జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వసంతకుమార్ అద్వర్యంలోను ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రఘురామ్ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ప్రతీ ఏడాది నవంబరు 1వ తేదీన జరుపుకుంటామని,ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్గా మారిందని, దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన నిజమైన రోజదని, ఆ రోజునే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటూ వచ్చామన్నారు. అయితే, 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్గా రెండు రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత గత చంద్రబాబు ప్రభుత్వం సంప్రదాయంగా వస్తున్న అవతరణ దినోత్సవాన్ని నిర్వహించలేదన్నారు. అయితే, ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరజీవి త్యాగాన్ని గుర్తించి, మళ్లీ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. రాష్ట్రాలు రెండు అయినా తెలుగు మాట్లాడే వారందరూ అమరజీవి త్యాగాన్ని అందరూ గుర్తించి అహింసా,సత్యాగ్రహలు కార్యసాధకు గొప్ప ఆయుధాలని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, జగ్గంపేట మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు, వైసీపీ నాయకులు నీలపల్లి అప్పారావు, పచిపులుసు వీరబాబు, కట్టు రాజు, కేతగిరి రఘు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో జగన్ రెడ్డి ఓట్ల రాజకీయం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): పెత్తందారులకు పెద్దన్నగా వ్యవహరిస్తున్న జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.నాలుగున్నరేళ్లుగా ప్రజలు జగన్ రెడ్డి పాలనలో నరకం అనుభవిస్తున్నారని,ఆ నరకం నుండి బయటపడి చంద్రబాబు నాయుడి స్వర్గధామం లాంటి పాలన సాధించుకుందామన్నారు. ఈ మేరకు రొంపిచర్ల మండలం చిట్టిపోతులూరిపాలెం,తురెమెళ్ళ,అలవాల,అచ్చయ్యపాలెం గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓటర్ వెరిఫికేషన్ను పరిశీలించారు. పలువురు కార్యకర్తలను పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో జగన్ రెడ్డి ప్రభుత్వానికి సమాధి సిద్ధమైందన్నారు. రూపాయి అవినీతి నిరూపించకుండా 52 రోజులుగా జైల్లో పెట్టి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. అది చాలదు అన్నట్లు ఈ రోజు మరో కేసు నమోదు చేసి జగన్ రెడ్డి అసలు సిసలైన నియంత అనిపించుకున్నాడన్నారు. ఈ నియంతను కాలగర్భంలో కలిపి..చంద్రబాబును గెలిపించుకుని,నిఖార్సైన ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని డా.చదలవాడ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులుకూరి జగ్గయ్య,గాడిపర్తి సురేష్,మెుండితోక రామారావు,శాఖమూరి రామ్మూర్తి,పల్లెల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



నరసాపురం, నవంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : అవినీతిలో కూలిపోయిన వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో అట్టడుగు స్థానంలో ఉందని రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉద్యోగాలు కావాలన్నా నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని 27వ వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు వార్డులోని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో స్త్రీలకు, యువతీ యువకులకు అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, సంకు భాస్కర నాయుడు, చల్లబోయిన వాసు, భోగిరెడ్డి ముత్యం, కోరాడ పాపారావు, రేవు పద్మారావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు గారూ .... మీ నిర్లక్ష్యం వలన ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు న్యాయం చేయండి

**నాయకుడిగా కాదు ఒక రైతుగా చేస్తున్న పోరాటం**

**ప్రాణ త్యాగానికి కూడా వెనకాడను**

**ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేసే వరకు నిరాహార దీక్ష ఆగదు**

**దీక్షను భంగం చేయాలనీ చూస్తే ఆత్మహత్య చేసుకుంటాను**

**రాజపూడి గ్రామంలో 3వ రోజు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర**




గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో 2009వ సంవత్సరంలో ప్రారంభించబడిన "తోట వెంకటాచలం పుష్కర ఎత్తి పోతల పథకం" ఆయకట్టులో సుమారు 37 వేల ఎకరాల భూమి ఉంది. ఈ పుష్కర కాలువ ద్వారా వస్తున్న నీటిపై ఆధారపడి రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నారు. అదేవిధంగా ఈ 2023 సంవత్సరంలో కూడా పుష్కర కాలువ ద్వారా సాగునీరు వస్తుందని నమ్మి రైతులు యుదావిధిగా పంటలు వేసి కుటుంబ సభ్యుల బంగారు నగలు తాకట్టు పెట్టడంతోపాటు వడ్డీలకు అప్పులు చేసి ఎకరానికి సుమారు 50వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన పంపు హౌస్ లో పాడైపోయిన పంపులు, పైపు లైన్లు మరమ్మతులు చేయించకపోవడం వలన రైతులు వేసిన పంటలకు సరైన సమయంలో నీరు అందివ్వక వేసిన పంటలు అన్ని ఎండిపోతున్నాయి. ఈ విషయంపై జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర గత నెల రోజుల నుండి సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రాలు అందించినా కానీ వారు స్పందించక పోవడంతో, రైతులందరికీ ఎలాగైనా న్యాయం జరిగేలా చేయాలి అనే ధృఢ సంకల్పంతో, ఎండిపోతున్న పంటలకు తక్షణమే సాగునీరు అందివ్వాలని లేనిచో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వలన ఎండిపోయిన పంటలకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత నెల 30వ తేదీన తాళ్లూరు పంప్ హౌస్ వద్దనే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. కానీ పోలీసు అధికారులు వారి బలగంతో వచ్చి 31వ తేదీ తెల్లవారుఝామున 3:30 గంటలకు అత్యంత దౌర్జన్యంగా వ్యవహరించి, ప్రజల తరపున నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కేయాలనే ఉద్దేశ్యంతో అత్యంత పాశవికంగా చొక్కా కాలర్ గొంతుకు బిగునుకునేలా పట్టుకుని బలవంతంగా తీసుకుని వచ్చి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్బంధించడం జరిగింది. అక్కడ వైద్యాధికారులు వైద్యం చేయబోతుంటే నిరాకరించి ఆసుపత్రిలోనే సూర్యచంద్ర 2వ రోజు ఆమరణ నిరాహార దీక్షను కొనసాగించారు. సూర్యచంద్రను కలవడానికి వచ్చిన వారిని ఎవరిని కూడా కలవకుండా నిర్బంధించారు మీరు ఆమరణ నిరాహార దీక్ష విరమిస్తేనే ఇక్కడి నుండి బయటకి పంపిస్తాము అని పోలీసులు అధికారులు చెప్పడంతో మరో దారి లేక అక్కడ వారు ఇచ్చిన %ూ=ూ% వాటర్ తీసుకుని అక్కడినుండి బయటకు వచ్చి రాజపూడి గ్రామంలో గల రామాలయంలో 3వ రోజు ఆమరణ నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. అధికారులు గత మూడు సంవత్సరాలుగా అంచనాలు వేసి పైపు లైన్ల గురించి, పంపు హౌస్ గురించి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తున్నా కాని నీటి పారుదల శాఖా మంత్రి అంబటి రాంబాబు గారి దగ్గర నుండి ఎటువంటి స్పందన లేదనీ అన్నారు. రైతులకు న్యాయం జరగడం కోసం శాంతియుతంగా చేస్తున్న నా ఈ ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేయడానికి పోలీసు యంత్రాంగం ప్రయత్నిస్తే మాత్రం రైతుల కోసం ప్రాణ త్యాగానికి కూడా సిద్ధం అని హెచ్చరించారు. ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం కలిసి నేను చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను ఎలా భగ్నం చెయ్యాలా అని ఆలోచించడం మానేసి, నష్ట పోతున్న రైతులను ఎలా ఆదుకోవాలి, ఇక ముందు ఇలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై ఆలోచన చేస్తే బాగుంటుంది అని సూచించారు. నీటి పారుదల శాఖా మంత్రి అంబటి రాంబాబు గారు స్వయంగా వచ్చి వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పోరాట స్ఫూర్తితో ఆయన చూపించిన ఆదర్శ మార్గాలలోనే ముందుకు సాగుతున్నామన్నారు. మా అధ్యక్షులు చెప్పిన విధంగా ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలలో జనసేన-తెలుగుదేశం కలిసే పని చేస్తాయని చెప్పారు. అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర నాయకులు కూడా ఈ పోరాటంలో పాల్గొని రైతులకు న్యాయం జరగడం కోసం చేస్తున్న ఈ నిస్వార్థ పోరాటంలో పాలు పంచుకోవాలని కోరారు.

## రూ.65 లక్షల అంచనా వ్యయంతో పట్టణంలో పలు సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తి: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల నవంబర్ 1 ప్రజా పాలన ప్రతినిదిపట్టణం లో మండల పరిషత్ నిధులు మరియు ఇతర నిధు లు రూ.65 లక్షల అంచనా వ్యయంతో ఇందిరాకాలనీ నవభారత్ కాలనీ లలో పూర్తిచేసిన సిసి రోడ్లను శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శిలాఫలకాలు ఆవిష్కరించి, ప్రారంభించారు అనంత రం పట్టణంలోని ఏకలవ్యుడి విగ్రహానికి, వడ్డే ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళు లు అర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకా రంతో కంచికచర్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేం దుకు కృత నిశ్చయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప ట్టణంలోని అన్ని వార్డుల అంతర్గత రహదారులను ప్రాధాన్యత క్రమంలో సిమెంటు రోడ్డులుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. పట్టణంలో ప్రజ లకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## మూడు వ్యవస్థలు సమన్వయంతో ముందుకు సాగాలి: సామినేని వెంకట కృష్ణ ప్రసాద్



జగ్గయ్యపేట నవంబర్ 1 ప్రజాపాలనప్రతినిధిపట్టణం 15వ సచివాలయం తొర్రగుంటపాలెం నందు వాలం టీర్లు,గృహసారథులు, సచివాలయం కన్వీనర్లతో ని యోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయ కులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు బుధవా రం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్ర సాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి గారి సంక్షేమ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించమని అన్నారు. రాష్ట్రంలో 87% పైగా గృహాల కు ప్రభుత్వం నుంచి ఏదో ఒక రూపంలో లబ్ధి పొం దుతున్నాయని చెప్పారు. తొర్రగుంటపాలెం నందు సిసి రోడ్లు,డ్రైనేజీలు,విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలి పా రు. అదేవిధంగాప్రతిగడపకుమంచిచేశామన్నారు. ఇలాంటి కార్యక్రమాలను వాలంటీర్లు, గృహసారథులు ,సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికి తెలియజే యాల ని అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుని మరొకసారి గెలిపించుకోవాలని కోరారుఅనంతరం జ గనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కంటి సమస్యతో బాధపడే వారు డాక్టర్స్ కు చూపించుకోగా ప్రభుత్వ%శీ% నుండి మంజూరైన కళ్ళజోడులను వారికి అందజే శా రుఈ కార్యక్రమంలో పట్టణ సచివాలయాల కన్వీ నర్ తుమ్మేపల్లి నరేంద్ర, సచివాలయ కన్వీనర్లు పూ సల పుల్లారావు,కాసర్ల బాలస్వామి, ధారావతు శ్యా మల, వార్డు నాయకులు,గృహ సారధులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములకు నివాళి అర్పించడానికి లేకుండా పోయింది: భాజపా నాయకులు తొర్లికొండసీతారామయ్య



నందిగామ నవంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధిఆంధ్ర రాష్ట్ర అవతరణ రోజు అమరజీవి పొట్టి శ్రీరాములుకి దండ వేయడానికి లేకుండా లీడర్స్ పార్కులో అసౌక ర్యాన్ని కలగజేయడం శోచనీయమని బిజెపి నాయకు లు తొర్లికొండ సీతారామయ్య ఖండించారు అధికార ప్రతిపక్ష పార్టీలు తమ స్వ లాభా పేక్ష స్వార్థంతో కోర్టు లకు వెళ్లి ఆయనను సా మాన్యులు నివాళి అర్పించ డానికి వీలు లేకుండా చేశారనిఅన్నారు స్థానిక గాంధీ సెంటర్లో కోట్లు ఖర్చుపెట్టి లీడర్స్ పార్క్ ఏర్పాటు చే స్తూ ఒకరునొకరు నిందించుకుంటూ సా మాన్య ప్రజల కు పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని అందుబా టులో లేకుండా చేయడం పట్ల భారతీ య జనతా పా ర్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు దీనిమీద మున్సిపల్ అధికారులు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు అధికారులు ఎవరికి వారు నా పరి ధిలో కాదని తప్పించుకుంటున్నారని ఆయన తెలిపా రు ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పాల్గొన్నా రు

## గూగులపాడు గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి ద్వారా 28.00 కోట్ల రూపాయలతో అభివృద్ధి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): రొంపిచర్ల మండలంలోని రొంపిచర్ల మరియు గోగులపాడు గ్రామంలో నరసరావుపేట నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పర్యటించారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం ఆవరణలో కమ్యూనిటీ హాల్ కోరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోగులపాడు గ్రామంలో మసీదు ప్రహరి గోడ నిర్మాణం కొరకు పనులను ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో 20:00 లక్షల రూపయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి గూగులపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో 50:00 లక్షల రూపాయలతో రోడ్డు మరియు సైడ్ కాలువలు నిర్మాణముకు నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గూగులపాడు గ్రామంలో సంక్షేమం అభివృద్ధి ద్వారా 28.00 కోట్ల రూపాయలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి చేసామని నరసరావుపేట నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల కన్వీనర్, మార్కెట్ యార్డ్ చైర్మన్, డైరెక్టర్లు, ఎంపిటిసిలు సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వినర్ లు, సచివాలయ గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి త్యాగం వెలకట్ట లేనిది.

**ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**



చీరాల, నవంబర్ 01, ప్రజాపాలన : ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కై, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని, ఆయన దేశ భక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు అన్నారు. చీరాల మండల రెవెన్యూ కార్యాలయంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివా ళు లర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రభాకరరావు మాట్లాడుతూ, చరిత్ర పుటలలో నిలిచిపోయిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆయన పడిన కష్టం, చేసిన ఉద్యమం తదితర అంశాలని వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెల్లవారకుండానే ఇంటింటికి పెంక్షన్ పంపిస్తున్న జగనన్నను దీవిస్తున్న అవ్వా,తాతలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని తాళ్ళపూడి మండలం పెద్దేవం గ్రామములో వై.సి.పి సీనియర్ నాయకుడు తోటత్రిమూర్తులు చేతులమీదుగా గ్రామంలో ని వృద్ధులు, వికలాంగులకు ఆయనే స్వయంగా ఇంటింటికి వెళ్లి అవ్వా తాతల మంచి చెడ్డలు అడిగి తెలుసుకుని పెంక్షన్ అందచేశారు, పెంక్షన్ తీసుకున్న గార్లమ్మ అనే అవ్వ మాటల్లో నా పెద్దకొడుకు జగన్ వచ్చిన తరువాతే నాకు ప్రతి నెల ఇంటికి క్రమం తప్పకుండా డబ్బులు తెచ్చి ఇస్తున్నారు,నాబిడ్డ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలి అని,నా పెద్ద కూతురు వనితమ్మ కు మేము రుణపడి ఉంటాము అని చెమర్చిన కండ్లతో ఆమె అన్నారు,ఈకార్యక్రమంలో వాలంటీర్,గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలైన సందర్భంగా మొక్కులు తీర్చుకుంటున్న అభిమానులు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు కొవ్వూరు నియోజకవర్గం అక్రమంగా అరెస్ట్ అయిన టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి బెయిల్ మంజూరైన సందర్భంగా రాజమహేంద్రవరం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మాజీ మంత్రి వర్యులు కె.ఎస్ జవహర్ ఆధ్వర్యంలో పశివేదల గ్రామం లోని పలు ఆలయాల్లో మొక్కులు చెల్లించుకున్న గ్రామస్తులు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ మా నాయకులు చంద్రబాబు ని అక్రమంగా అరెస్ట్ చేసి జైలు లో పెట్టారు, ఏ తప్పు చేయకుండా, ఎటువంటి ఆధారాలు చూపకుండా కక్ష సాధింపు చర్యగా ఆయన్ను జైలు లో పెట్టారని కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గారపాటి రామచంద్రరావు, గారపాటి శ్రీనివాసరావు , కొవ్వూరు మాజీ ఏఎంసి చైర్మన్ వేగి చిన్న , పశివేదల గ్రామ ఉప సర్పంచ్ ఆలపాటి సాయి కృష్ణ , వేములపల్లి శ్రీనివాస్, మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకి ఘననివాళులుఅర్పించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ నవంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప ట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పొట్టి శ్రీరాములు రాష్ట్ర సాధనకు ఆమరణ నిరా హార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహానుభావుడన్నా రు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరా ములు ఎంతో కృషి చేశారని చెప్పారు. మహాత్మా గాం ధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ వంటి ఆశయాల కోసం అనితర కృషి చేశారని తెలిపారు. నే టి యువత పొట్టి శ్రీరాములు ఆదర్శంగా తీసుకొని పో రాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలు పునిచ్చారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు



నందిగామ నవంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అవతర ణకు ఆసువులు బాసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు విగ్ర హ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటిం చారు ఈ కార్యక్రమంలో తెదేపా కౌన్సిలర్లు నాయకు లు తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ ప్రీమియర్ కి డేట్ ఫిక్స్ చేసుకున్న భగవంత్ కేసరి?




టాలీవుడ్ స్టార్ హీరో, నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది. లాంగ్ రన్ లో ఈ సినిమా మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ పై తాజాగా ఓ క్లారిటీ వచ్చింది.నవంబర్ 23, 2023 నుండి ప్రముఖ ఓటిటి సంస్థ అయిన అమెజాన్ ప్రైమ్ వీడియో లో ప్రసారం కానుంది. దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది. కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ విలన్ పాత్రలో నటించారు. శ్రీ లీల, శరత్ కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించారు.

## నేటి నుండి పుష్ప 2 ది రూల్ కొత్త షెడ్యూల్!

పుష్ప ది రైజ్ చిత్రం తో నేషనల్ అవార్డ్ గెలుచుకొని సెన్సేషన్ క్రియేట్ చేసారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఈ చిత్రం సాధించిన విజయం తర్వాత బన్నీ, పుష్ప 2 ది రూల్ చిత్రం చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం కి సంబందించిన షూటింగ్ పై తాజాగా ఒక క్లారిటీ వచ్చింది. రేపటి నుండి ఈ సినిమాకి సంబందించిన కొత్త షెడ్యూల్ ఒకటి స్టార్ట్ కానుంది. హైదరాబాద్ లో స్టార్ట్ కానున్న ఈ షెడ్యూల్ లో పూర్తి స్థాయి యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతుంది. అయితే దీనిపై మేకర్స్ నుండి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ల వెడ్డింగ్ కోసం ఇటలీ కి వెళ్ళారు. పెళ్లి తర్వాత బన్నీ రిటర్న్ కానున్నారు. ఈ చిత్రం లో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించగా, ఫాహద్ ఫజిల్, ధనంజయ, అనసూయ భరద్వాజ్, సునీల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.




## ఎల్‌సీయూ లో అరడజను సినిమాలు



సౌత్ సినీ ఇండస్ట్రీలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ కి విభిన్నమైన ఇమేజ్ దక్కింది. ఆయన ఖైదీ సినిమా తో పాన్ ఇండియా స్థాయిలో దర్శకుడిగా మంచి పేరును దక్కించుకున్నాడు. విభిన్న యాక్షన్ సినిమాల దర్శకుడిగా లోకేష్ కనగరాజ్ కి మంచి క్రేజ్ దక్కింది. ఎల్‌సీయూ అంటూ దర్శకుడి నుంచి వరుస సినిమాలు రాబోతున్నాయి. తాజాగా తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరో గా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో లియో సినిమా వచ్చింది. తెలుగు లో లియో ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు కానీ తమిళంలో మాత్రం వందల కోట్ల వసూళ్లు సాధించింది. ఖైదీ మరియు విక్రమ్ సినిమాల రేంజ్ లో లియో లేదు అనేది ఓవరాల్ టాక్. అయినా కూడా లోకేష్ కనగరాజ్ రేంజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం సూపర్ స్టార్ రజినీకంత్ తో సినిమాను చేసేందుకు గాను లోకేష్ రెడీ అవుతున్నాడు. వచ్చే ఏడాదిలోనే ఖైదీ 2 ను మొదలు పెట్టబోతున్నట్లుగా ఇటీవల లియో సినిమా ప్రెస్ మీట్ లో లోకేష్ కనగరాజ్ ప్రకటించాడు. ఖైదీ 2 సినిమా చాలా విభిన్నమైన పాత్రలు ఉంటాయని లోకేష్ ఇప్పటికే హింట్ ఇచ్చాడు. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లోని పాత్రలు అన్నింటిని కూడా ఖైదీ 2 లో మరింత డెప్త్ గా చూపించబోతున్నట్లుగా కూడా దర్శకుడు పేర్కొన్నాడు. హీరో లు, విలన్ లను ఖైదీ 2 లో చూపించే తీరుకు కచ్చితంగా ప్రేక్షకులు సర్ ప్రైజ్ అవ్వబోతున్నారు అంటూ తమిల్ మీడ   ఇక ఎల్‌సీయూ నుంచి మరిన్ని సినిమాలు వస్తాయట. ముఖ్యంగా ప్రస్తుతం రజినీకాంత్ తో తీయబోతున్న సినిమా తర్వాత ఖైదీ 2, విక్రమ్ 2, రోలెక్స్ పాత్ర తో ఒక ఫుల్ నిడివి సినిమాను మరియు లియో 2 ను కూడా చేస్తానంటూ లోకేష్ కనగరాజ్ ప్రకటించాడు. ఇవన్నీ కూడా కనెక్షన్ తో ఉంటాయని, అందువల్ల ప్రేక్షకులు కచ్చితంగా సర్ ప్రైజ్ ఫీల్ అవుతారు అంటూ ఆయన ధీమాగా ఉన్నాడు. రాబోయే మూడు నాలుగు ఏళ్లలో ఎల్‌సీయూ నుంచి ఎలాంటి సినిమాలు, పాత్రలు వస్తాయో చూడాలి.

## గుంటూరు కారం, గేమ్ చేంజర్ ల పై థమన్ ఇంట్రెస్టింగ్ పోస్ట్!



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ గుంటూరు కారం. వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 12, 2024 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే విధంగా మెగా పవర్ స్టార్ రాంచరణ్ హీరోగా, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ గేమ్ చేంజర్. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ రెండు భారీ చిత్రాలకి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ మ్యూజిక్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ రెండు చిత్రాలకి సంబందించిన ఫస్ట్ సింగిల్స్ ఈ మంత్ లో రిలీజ్ కాబోతున్న సంగతి అందరికీ తెలిసిందే. నవంబర్ వచ్చేసింది, గుంటూరు కారం, గేమ్ చేంజర్ ట్యాగ్ లను యాడ్ చేసి ఫైర్ ఎమోజి లతో పోస్ట్ చేశారు థమన్. ఈ పోస్ట్ కొద్ది సేపటికే సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది.

# కొత్త ఇంటి ప్రవేశానికి బాలయ్య రెడీ



నటసింహ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం భగవంత్ కేసరి బాక్సాఫీస్ విజయాన్ని ఆస్వాధిస్తున్నారు. అఖండ తర్వాత మరో విజయాన్ని ఆయన తన ఖాతాలో వేసుకున్నారు. ఇదే ఉత్సాహంలో వరుస చిత్రాలకు కమిటవుతున్నారని సమాచారం. 2024లో నందమూరి నటవారసుడు మోక్షజ్ఞను లాంచ్ చేస్తానని ఇదివరకూ ఓ ఇంటర్వ్యూలో బాలకృష్ణ అన్నారు. అయితే అంతకంటే ముందే ఒక బిగ్ సర్ ప్రైజ్ కి ఆయన సిద్ధమయ్యారు. ప్రస్తుతం బంజారాహిల్స్ రోడ్ నం.12లోని నందమూరి బాలకృష్ణ విశాలమైన భవంతిలో నివసిస్తున్న సంగతి తెలిసిందే. కీలకమైన కూడలి పరిసరాల్లో ఇది ఉంది. కానీ ఇప్పుడు ఆయన తన అడ్రెస్ మార్చేందుకు రెడీ అవతున్నారని గుసగుస వినిపిస్తోంది. రకరకాల కారణాలతో బాలకృష్ణ ఇప్పుడు జూబ్లీహిల్స్‌లోని కొత్త ఇంటికి మారనున్నాడని కథనాలొస్తున్నాయి. ఈ కొత్త ఇల్లు జూబ్లీహిల్స్ ప్రాంతంలోని మెగాస్టార్ చిరంజీవి ఇంటికి సమీపంలో ఉంది. ఫిబ్రవరి 2024లో బాలయ్య గృహ ప్రవేశం చేయనున్నాడని ప్రస్తుతం ఇంటీరియర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని సమాచారం. అయితే నటసింహం ఇంత సడెన్ గా ఇల్లు మారడం వెనక బలమైన కారణాలు ఏవైనా ఉన్నాయా? అంటూ అభిమానుల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రోడ్ నం.12లోని ఇంటి పరిసరాలు నిరంతర ట్రాఫిక్ తో మరింత రద్దీగా మారాయి. అందుకే ఇల్లు మారుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కూడలి పరిసరాల్లోని ట్రాఫిక్ సిగ్నల్ కి బాలయ్య ఇల్లే ఒక ల్యాండ్ మార్క్. ఇప్పుడు అక్కడ రణగొణ ధ్వనులు అంతకంతకు పెరుగుతున్నాయే కానీ తరగడం లేదు. అందుకే ఇప్పుడు ప్రశాంతంగా ఎలాంటి ట్రాఫిక్ శబ్ధాలు లేని మరో చోటికి మారుతున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే ఇప్పటికి ఇవన్నీ నిరాధార వార్తలు. నందమూరి కుటుంబం తాము ఇల్లు మారే విషయాన్ని అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్తలు నిజమే అయితే మెగాస్టార్ చిరంజీవి.. నందమూరి బాలకృష్ణ ఇరుగు పొరుగు వారు అవుతారు. ఇది ఫ్యాన్స్ లో ఉత్కంఠ రేపే విషయం. ఎన్బీకే తదుపరి కేఎస్ రవీంద్ర అలియాస్ బాబి దర్శకత్వంలో ఓ సినిమాకి రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. ఆదిత్య 999 మ్యాక్స్ తో తనయుడు మోక్షజ్ఞను బాలయ్య లాంచ్ చేస్తారని అభిమానులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. మోక్షజ్ఞ ప్రస్తుతం లుక్ మేకోవర్ పై దృష్టి సారించారు.

# ఓటీటీ కి కొత్త 'లియో' ని రెడీ చేస్తున్నారట!




తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన లియో సినిమా ఆశించిన స్థాయి లో విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. తమిళ్ లో మంచి వసూళ్ళ సాధించినా కూడా తెలుగు మరియు ఇతర తమిళేతర భాషల్లో మినిమం వసూళ్లు కూడా దక్కించుకోలేదు అంటూ బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. దసరాకి ప్రేక్షకుల ముందుకు వచ్చిన లియో ఇంకా తమిళనాట థియేటర్లలో సందడి చేస్తోంది. త్వరలోనే ప్రముఖ ఓటీటీ లో ఈ సినిమా ను స్ట్రీమింగ్ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సాధారణంగా థియేట్రికల్ రిలీజ్ కోసం రెడీ చేసిన ఫైనల్ ఎడిటెడ్ వర్షన్ ను ఓటీటీకి ఇస్తారు. దాన్నే ఓటీటీ లు స్ట్రీమింగ్ చేయడం జరుగుతుంది. కానీ లియో విషయంలో అలా కాకుండా భిన్నంగా జరుగబోతుంది. లియో సినిమా ఓటీటీ వర్షన్ కోసం ప్రత్యేకంగా రీ ఎడిటింగ్ జరుగుతుందట. హీరో విజయ్ కి సంబంధించిన కొన్ని సన్నివేశాలను మరింత ఎలివేషన్ ఇస్తూ ఉండేలా రీ ఎడిట్ చేస్తున్నారట. అంతే కాకుండా సంజయ్ దత్ పాత్ర ను మరింతగా పెంచుతున్నారు. ఇక సినిమాలో వచ్చే కీలకమైన ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల యొక్క నిడివిని పెంచుతున్నట్లు కూడా సమాచారం అందుతోంది. మొత్తానికి లియో సినిమా ను థియేటర్ లో చూసింది కాకుండా ఓటీటీ లో కొత్తగా ఉంటుందని అంటున్నారు. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రకటించడంతో అభిమానులు చాలా ఆసక్తిగా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేస్తున్నారు. వచ్చే వారంలో ఓటీటీ స్ట్రీమింగ్ కు సంబంధించిన మరింత క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. లియో సినిమా లో విజయ్ కి జోడీగా త్రిష హీరోయిన్ గా నటించింది. ఇక విజయ్ ని రెండు విభిన్నమైన లుక్ లో ఫ్యాన్స్ చూసిన విషయం తెల్సిందే. ఓటీటీ వర్షన్ లో దాదాపుగా 30 నుంచి 35 నిమిషాల వరకు అదనపు సన్నివేశాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. సెన్సార్ లో పోయిన షాట్స్, కట్స్ కూడా ఓటీటీ వర్షన్ లో ఉంటాయని తెలుస్తోంది.

## విక్రమ్ "ధృవ నట్చతిరం" యూఎస్ ప్రీమియర్స్ కి డేట్ ఫిక్స్!




కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ డైరెక్షన్ లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ ధృవ నట్చతిరం. నవంబర్ 24, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రాన్ని యూఎస్ లో సరిగమ సినిమాస్ మరియు థింక్ బిగ్ పిక్చర్స్ వారు నవంబర్ 23 న రిలీజ్ చేయనున్నారు. ఇదే విషయాన్ని ఒక పోస్టర్ ద్వారా వెల్లడించారు. రీతు వర్మ, ఆర్. పార్థిబన్, రాధికా శరత్ కుమార్, సిమ్రాన్, వినాయకన్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి హరీష్ జయరాజ్ సంగీతాన్ని అందించారు. ఈ యాక్షన్ ఎంటర్టైనర్ పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.